# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, డిసెంబరు 13, 2010

13 వ శా. స. VI సమావేశం, వాల్యూం -- VIII నంబరు -- 3

శక సంవత్సరం - 1932, అగ్రహాయణం - 22

**MONDAY, THE 13th DECEMBER, 2010**

**13 L.A. VI SESSION, VOL—VIII No. - 3**

***22 - Agrahayan, 1932 - S.E.***

#


శాసనసభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ పి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎస్.టి.పి. శ్రీనివాసన్<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయరాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ : )**
**(6వ సమావేశం : మూడవ రోజు)**

**సోమవారం, డిసెంబరు 13, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు (అనుబంధం-1)
3. సభా కార్యక్రమం
   నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాల కొనసాగింపు గురించి
4. ప్రకటన
   ప్రత్యేక తెలంగాణ మరియు సమైక్యాంధ్ర ఉద్యమాల సందర్భంగా నమోదైన కేసుల ఉపసంహరణపై గౌరవ హోం మంత్రి గారి ప్రకటన
5. హోం మంత్రి గారి ప్రకటనపై – చర్చ
6. సభా కార్యక్రమం
7. ప్రభుత్వ బిల్లు
   2010, ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయాల చట్టాలు (సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది)
8. సభా కార్యక్రమం
   హోం మంత్రి గారి ప్రకటనపై అభ్యంతరాలు
9. సభా కార్యక్రమం
   హోం మంత్రి గారి ప్రకటనపై అభ్యంతరాలు మరియు రైతుల సమస్యలపై చర్చ కొరకు అభ్యర్థనలు

oooooooooo

(సభ ఉ. 9.00 గం.లకు ప్రారంభమైనది)
( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. DEPUTY SPEAKER: Let me read out the notices given for various Adjournment Motions.

1) Adjournment Motion given notice of by Smt. Vanga Geetha Viswanath garu and others regarding “Purchase of discoloured paddy through the purchase centres at minimum support price.”

2) Adjournment Motion given notice of by Sri Etala Rajender Garu and others regarding “Withdrawal of cases filed against the students, agitators and advocates”.

3) Adjournment Motion given notice of by Sri G. Mallesh Garu and others regarding “the need to provide better facilities for Pranahitha Pushkarams.”

4) Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding “Problems faced by Temporary and Contract Employees working in various State Government Departments.”

All the above notices were disallowed. Now we will move on to the Question Hour.

(ఈ సందర్భంలో పలువురు ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల ముందు లేచి నిలబడి హోం మంత్రి గారిచే స్టేట్‌మెంట్ ఇప్పించాలని కోరారు)

It is very much in the Business. The Government has already assured the House that it will give a statement. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంతకు ముందే మీకు అస్యూరెన్స్ ఇచ్చారు. ఆ రెండు సమస్యల పైన చర్చించడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కాబట్టి దయచేసి సహకరించండి. Let us begin the week in a positive manner.

(ఈ సందర్భంలో టి.ఆర్.ఎస్. సభ్యులు "ఒక్కొక్క విద్యార్థిపై 80, 90 కేసులా– సిగ్గు, సిగ్గు – T.R.S." "విద్యార్థులు జైళ్లలో మీరు మంత్రి పదవుల్లోనా – T.R.S. " అని రాసి వున్న ప్లకార్డులు పట్టుకుని స్పీకర్ పోడియం వద్దకు చేరుకున్నారు.)

(అంతరాయం)

రెండు రోజుల నుంచి ప్రభుత్వం కూడా స్టేట్‌మెంట్ ఇస్తామని చెబుతున్నది. Government has come forward. The Hon'ble Chief Minister has assured on the Floor of the House, that the Government will give a statement. We have already lost 2 days of precious time. దయచేసి సహకరించండి. క్వశ్చన్ అవర్ అయిన తరువాత.... we will take up the Business.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర)ః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో ఏర్పడిన అనేక సమస్యల నేపథ్యంలో ప్రజలంతా ఓట్లు వేసి శాసన సభ్యులుగా మనల్ని ఈ సభ లోకి పంపించారు. వాళ్ల సమస్యల మీద, వాళ్ల కోరికల మీద, వాళ్ల ఆవేశాల మీద మనమందరం ఇక్కడ మాట్లాడుకొని వాళ్లకేదన్నా న్యాయం చేస్తామనే ఆలోచనతో మనల్ని ఇక్కడకు పంపించారు. గత మూడు రోజుల నుంచి ప్రజలు తదేక దృష్టితో ఈ శాసన సభలో మనం ఏ విధంగా న్యాయం చేస్తామనే ఆలోచనతో చూస్తున్నారు. నేను ఈ సభలో ఉన్న గౌరవ ప్రతిపక్ష సభ్యులందరికీ మీ ద్వారా ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రకృతి వైపరీత్యం గురించి ఈ రాష్ట్రంలో ఉన్న రైతాంగ సోదరులందరూ కూడా అనేకమైన సమాధానాలు ప్రభుత్వం ద్వారా వస్తాయనే ఆశతో ఉన్నారు. అలాగే రాష్ట్రంలో ఏర్పడినటువంటి అనేకమైన ప్రాంతీయ భావోద్రేకాలతో ఏర్పడినటువంటి , క్షణికావేశాలతో బాధపడినటు వంటి అనేక మంది విద్యార్థుల కేసుల గురించి కూడా ఈ సభలో చర్చకు వచ్చి ఏదైనా న్యాయం జరుగుతుందనే ఆశతో వారంతా ఎదురు చూస్తున్నారు. దయచేసి సభ్యులను నేను ఒకటే కోరుతున్నాను. రైతుల సమస్యల పైన, విద్యార్థుల కేసుల పైన సమాధానం చెప్పడానికి, చర్చించడానికి, వాళ్లకు న్యాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రతిపక్ష సభ్యులు వాళ్లకు న్యాయం జరగనీయకుండా సభలో అల్లరి చేస్తూ సభ నడవనీయకుండా చేస్తున్నారు. దయచేసి వారికి నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి సభను నడపనీయండి. ప్రజలకు న్యాయం చేసే విధంగా, మేలు చేసే విధంగా సహకరించండి అని కోరుతున్నాను.

(పోడియం వద్ద ఉన్న టి.ఆర్.ఎస్. పక్షానికి చెందిన సభ్యులు "విద్యార్థుల పైన పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి"
అని నినాదాలు చేయసాగారు)
(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: This is not proper. Please don't do that in the House. సభ గౌరవం, సాంప్రదాయం కాపాడండి. ఆ విధంగా చేయకండి.

(Interruptions Continued)

Now, the House adjourned for 15 minutes.

**(The House then adjourned at 9-05 AM for 15 minutes)**

ఉ.9.30

(సభ తిరిగి ఉ.9.32 నిమిషాలకు ప్రారంభం అయింది- గౌ.ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

(టి.ఆర్.ఎస్. సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ వెల్ లోకి వచ్చారు)

శ్రీ టి.హరీష్ రావు (సిద్ధిపేట) (మైకు లేకుండా): సార్, స్టేట్‌మెంటు ఇప్పించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సభ నడవాలంటే సభ్యులందరూ సహకరించాలి. ప్రభుత్వం తరఫు నుంచి మీ కోరిక మేరకు ఈ రెండు అంశాల మీద స్టేట్‌మెంట్ ఇవ్వడానికి, చర్చించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. మనం సభా సమయాన్ని రెండు రోజులు వృధా చేసుకున్నాం. శాసన సభలో ఏ విధంగా చర్చలు జరుగుతున్నాయా అని రాష్ట్ర ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. Please cooperate.

(అంతరాయం)

I advise the Members not to come into the well of the House. Let us go into the Question Hour. రెండు రోజుల సమయాన్ని మనం వృధా చేసుకున్నాం. Please don't do that again. రాష్ట్రంలో ప్రజలంతా ఎదురు చూస్తున్నారు.

(శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీచే అంతరాయం)

(ఈ సందర్భంలో T.R.S., M.I.M. సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు చేరుకున్నారు)

AKBARUDDIN OWAISI(CHANDRAYANAGUTTA):

جناب اکبرالدین اویسی: صاحب! وزیر داخلہ کو Statement میں ہمارے مطالبہ کو بھی شامل کرنے کے لئے کہیے۔

جناب ڈپٹی اسپیکر: اویسی صاحب! آپ کو بھی بات کرنے کے لئے موقع دیا جائے گا۔

جناب اکبرالدین اویسی: صاحب! ہر مسلم طالب علم پر 10-10 کیسس بک کئے گئے ہیں۔ میرے پاس تمام FIRs کی کاپیاں موجود ہیں۔ ان کے ساتھ بھی انصاف کیا جانا چاہیے۔

శ్రీ డి.శ్రీధర్ బాబు (శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి): అధ్యక్షా, మీ ద్వారా, సభా సాంప్రదాయాల విషయంలో సభాపతిగా ఉన్న మీరు తప్పకుండా సభ్యుల గౌరవాన్ని కాపాడే బాధ్యత తీసుకుంటారని I want to raise a point of order. ఈ వేళ ప్రొద్దున జరిగిన ఒక అంశంపై I would like to quote Sub-Rule No. XIII of Rule 316 of Rules of Procedure and Conduct of Business to be followed in the House. Sir, it is located on Page No.118.

(ఈ సందర్భంలో స్పీకర్ పోడియం వద్ద ఉన్న టి.ఆర్.ఎస్. సభ్యులు "విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలి" అని నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, it says that "any member shall not wear or display badges of any kind in the House". ఇవాళ ఈ సభకు సంబంధించిన శాసన సభ్యులు ఈ సభా గౌరవాన్ని కాపాడే విధంగా ఆ హుందాతనాన్ని కాపాడే ప్రయత్నం చేయలేదు. ఈ విషయంలో సభ్యులకు మీరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను. ప్రతిరోజు యూనిఫామ్ విషయంలో గానీ వాళ్లు తీసుకు వస్తున్న పరికరాలకు సంబంధించి....... ఇది చట్ట సభ, ఈ సభకు సంబంధించి గౌరవాన్ని కాపాడే విధంగా, గౌరవ శాసన సభ్యులు ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేసే విధంగా మీరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

(ఈ సంద ర్భంలో టి.డి.పి. సభ్యులు "విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలి – రైతుల సమస్యలపై చర్చ ప్రారంభించాలి" అని రాసివున్న ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ వెల్‌లోకి వచ్చారు)

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta)(without mike): Sir, I just want one assurance. The statement to be read by the Hon'ble Home Minister should also address the cases registered against Muslim youth. Why is she not responding to the same?

MR.DEPUTY SPEAKER: Owaisi Saab, the entire State is looking forward to the debate. Two most critical issues are involved in this. The Government is willing to give a statement. The Government has already assured the House that they will give the statement.

(ఈ సందర్భంలో స్పీకర్ పోడియం వద్ద ఉన్న టి.ఆర్.ఎస్. సభ్యులు, వెల్‌లో ఉన్న టి.డి.పి. సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

(స్పీకర్ పోడియం వద్ద ఉన్న M.I.M. సభ్యులు స్టేట్‌మెంట్ కోసం పట్టుపట్ట సాగారు)

Mr.Owaisi I request you to call back your members. Please call back your Members in the interest of the entire House. Kindly co-operate.

SRI AKBARUDDIN OWAISI: Sir, I want to know whether our issue will also be addressed in the Statement or not?

MR. DEPUTY SPEAKER: Let us run the House. Minister for Legislative Affairs would like to say something on this issue. Yes, Minister for Legislative Affairs.

SRI D.SRIDHAR BABU: Sir, through you, I would like to appeal to Sri Akbaruddin Owaisi to co-operate. Let the statement be read on the Floor of the House.

ఉ.9.40

Whatever Owaisi Sab has projected, the Statement will contain everything. Why should there be a doubt about it? All the sensitivities have been understood. In the discussion, the Home Minister will address to it. Let them have some sort of trust on us.

SRI AKBARUDDIN OWAISI: I just want to know as to whether the Statement will contain the issue which I have raised. That's it. I want this issue also to be addressed in the Statement. I just want an assurance from the Government.

MR.DEPUTY SPEAKER: You please resume your seats.

శ్రీమతి పి.సబిత (హోం శాఖామంత్రి): అధ్యక్షా, తెలంగాణా మరియు సమైక్యాంధ్రా ఉద్యమంలో విద్యార్థుల పైన కేసులను ఎత్తివేయాలనే ప్రక్రియలో భాగంగా చాలా రోజుల నుండి వచ్చిన రిక్వెస్టులను దృష్టిలో పెట్టుకొని, కేస్ బై కేస్ స్టడీ చేయాల్సి వచ్చింది. గౌరవ సభ్యులు శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ గారు రిక్వెస్ట్ చేస్తున్నట్లు కమ్యూనల్ పైలెన్సులో ఇన్వాల్వ్ అయిన విద్యార్థుల పైన వున్న కేసులను ఎత్తివేసే విషయాన్ని ఎగ్జామిన్ చేయండని ఏదైతే చెబుతున్నారో తప్పకుండా కేసు బై కేసు స్టడీ చేసి సిమిలర్‌గా ఉన్న కేసులను తప్పకుండా పరిశీలించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తమరి ద్వారా సభకు మనవి చేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: I think that is a very good assurance.

SRI AKBARUDDIN OWAISI: What is this Sir? It is not clear whether our issue will be taken up in the Statement or not.

MR.DEPUTY SPEAKER: The Home Minister has already given the assurance.

جناب اکبرالدین اویسی: ڈپٹی اسپیکر صاحب! وزیر داخلہ کے Statement میں ہمارا مسئلہ بھی آرہا ہے یا نہیں، وضاحت کرنے کے لئے بولئے۔ صاحب! مسلمانوں کے ساتھ انصاف نہیں ہو رہا ہے۔ ☆ انہیں ہمارے issue کو بھی address کرنے کے لئے بولئے۔

SRI P.ASKHOK GAJAPATHI RAJU (Vizianagaram): What is this Speaker Sir?

SRI T.HARISH RAO: Owaisi Saheb, we are all with you. Cases of all the students should be withdrawn.

MR.DEPUTY SPEAKER: Nothing is going on record.

☆ Expunged as ordered by the Chair.

جناب اکبرالدین اویسی: صاحب! آج 400 مسلمان نوجوان پریشان ہیں۔ ان کے خلاف Rowdy Sheets اور History Sheets کھول دیئے گئے ہیں۔ وزیرداخلہ کے Statement میں اس مسئلہ کو بھی شامل کرنے کے لئے بولئے۔ صاحب! ہمارے ساتھ بھی انصاف کیا جانا چاہیئے۔ مسلمانوں کے کیسوں کو بھی withdraw کیا جانا چاہیئے۔

MR.DEPUTY SPEAKER: Mr.Owaisi, please do not lose your cool. You should have some patience and wait till the Statement is made in the House. Then you can ask for clarifications.

SRI AKBARUDDIN OWAISI: Sir, will the cases of the Muslim youth not be withdrawn? Rowdy Sheets and History Sheets have been opened against them.

MR.DEPUTY SPEAKER: It is very unfortunate.

(INTERRUPTIONS FROM MEMBERS, M.I.M. PARTY)

Owaisi Garu, you are well aware of the procedures of the House. Once a Statement is laid in the House, I will certainly allow for one round of clarifications. The Government will respond to that.

SRI AKBARUDDIN OWAISI: We would like to know as to whether the Statement to be made will contain the issue raised by our Party or not.

(At that stage, Members belonging to the M.I.M. Party rushed to the podium)

MR.DEPUTY SPEAKER: Please resume your seats.

SRI AKBARUDDIN OWAISI: Sir, let the Home Minister clarify whether our cases are also being withdrawn or not. Our issue should also be addressed in the same statement.

(INTERRUPTIONS CONTINUED)

MR.DEPUTY SPEAKER: I will ask the Minister for Home to clarify once again. Please sit down Owaisi Garu. Do not lose your temper. Yes, Minister for Home.

శ్రీమతి పి.సబిత ః ఈ రెండు సమస్యలు వేర్వేరుగా చూడాల్సిన సమస్యలు అధ్యక్షా. ఉద్యమం అనేది ఒక సున్నితమైన అంశం. ఆ అంశం మీద ఈ ప్రాంతంలో, ఆ ప్రాంతంలో అనుకోని పరిస్థితుల్లో భావోద్వేగంతో అన్ని వర్గాల ప్రజలు, అన్ని కులాలకు, అన్ని మతాలకు సంబంధించిన ప్రజలందరూ సున్నితమైన అంశం మీద పోరాటం చేసి, ఉద్యమం రూపంలో ఉన్నటువంటి పరిస్థితిని ఎగ్జామిన్ చేసి, ఇప్పటికి రెండు, మూడు రోజుల ముందు స్టేట్‌మెంటును కూడా ప్రిపేర్ చేయడం జరిగింది. కమ్యూనల్ వయలెన్స్ విషయంలో, దీనిని ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో విద్యార్థులు ఎవరైతే ఉన్నారని అంటున్నారో, విద్యార్థుల మీద కేసులు పెట్టారని గౌరవ సభ్యులు సభ ముందుకు తీసుకు వచ్చారో, వాటిని ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది. దాని మీద కావాలంటే వేరుగా స్టేట్‌మెంటు ఇవ్వమంటే ఇస్తాము. ఈ అంశంలో దానిని ఇంక్లూడ్

చేయలేము. ఈ అంశం వేరు, ఆ అంశం వేరు. కాబట్టి, దయచేసి గమనించమని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Our issue is not a separate one. That is also agitation. This is also agitation. They are also booked under the same sections. Rowdy Sheets and History Sheets have been opened only in our cases and not in their cases.

MR.DEPUTY SPEAKER: You should be reasonable now Owaisi Garu. They have agreed to give a separate Statement again. You should appreciate that.

SRI AKBARUDDIN OWAISI: They are not getting passports on account of opening of Rowdy Sheets and History Sheets. They are not getting jobs. Our issue is not a separate one. That is also agitation. This is also agitation. What is it Sir?

MR.DEPUTY SPEAKER: I request the Hon'ble Chief Minister to speak now. Owaisi Garu, please sit down.

SRI N.KIRANKUMAR REDDY (Chief Minister): Mr.Owaisi, the two issues are different. Cases connected with communal riots are different from this. This is an agitation for separate and integrated State. It is connected with passions and that is connected with other issues. We will have to view communal riots in a different perspective. What you are saying, you can either raise it in this issue in the discussion part of it and I will tell the Minister to answer to that or if you want a separate statement on that, we are ready to give it. But we cannot club these two issues for the simple reason that the two issues are different. Please differentiate between these two issues. But whatever cause you are saying, where the students are concerned and where there are same sections, we are ready to review it and we are ready to see that no innocent person is punished. We are very clear about it. We will make a separate statement if you want or in the process of the statement, if you want to raise certain issues, we are ready to answer. Please cooperate with us.

SRI AKBARUDDIN OWAISI: In that same Statement, this issue can also be addressed.

SRI N.KIRANKUMAR REDDY: We cannot address two different issues. Communal riots is a totally different issue and different region. You are talking about Mecca Masjid blast and other issues. Please understand the sensitivity of the issue. It connects two communities. It is about Hindu Muslim clashes. That is a different issue. We have to view the whole thing in a different perspective. I request you to cooperate. If you want to raise that in this, you can and the Minister will reply or if you want a separate statement on that, we are ready to give a separate Statement. Please cooperate. Let the Business of the House go on.

SRI AKBARUDDIN OWAISI: The communal riots have happened in Hyderabad, but the cases have been booked in the entire State.

SRI N.KIRANKUMAR REDDY: We have to view taking into consideration the whole State of Andhra Pradesh. We have to view that in a different view. We cannot take the same view.

SRI AKBARUDDIN OWAISI: History sheets and rowdy sheets have been opened.

SRI N.KIRANKUMAR REDDY: All that we can discuss. Whatever you want to discuss on that, you can. If you want us to give a separate Statement, we will give it. We

can also consider each case by its merit. Please cooperate with us. Let the House go on. We will take up all the Business.

SRI AKBARUDDIN OWAISI: That is an agitation for a region and this is also an agitation. How can it be a separate issue? When their cases are being withdrawn, our cases should also be withdrawn. Why double standards are being adopted? It cannot be a different issue as the Sections of the FIRs are same.

SRI N.KIRANKUMAR REDDY: We are ready to discuss and review the subject also. We are ready to discuss on communal clashes and review the subject also. If you want a separate discussion, we are ready for it. If you want to add to this, please do it. The Minister will reply to that. We have to review each case.

(INTERRUPTIONS)

SRI AKBARUDDIN OWAISI: Sir, I have got copies of FIRs which contain the same Sections. This is also an agitation like that. When you are withdrawing their cases, our cases should also be withdrawn.

MR.DEPUTY SPEAKER: He has already agreed for that. The Government has agreed to it.

SRI AKBARUDDIN OWAISI: Sir, when will our separate Statement come? Whether in this current Session or in the Budget Session? Sir, please ensure that it comes in this Session itself.

ఉ.9.50

جناب اکبرالدین اویسی: ڈپٹی اسپیکر صاحب! Question Hour ہی لے لیجئے صاحب، اس لئے کہ Communal Riots کے بارے میں وزیر داخلہ کا Statement کب آئے گا، اس کا کچھ پتہ نہیں۔ معلوم نہیں کہ وہ اسی سیشن میں آئے گا یا پھر آنے والے بجٹ سیشن میں۔

MR.DEPUTY SPEAKER: You cannot decide the Business of the House. You should give me some time. I will discuss with the Government and inform you about the time as to when the Statement will be laid in the House. Now, let us take up the question hour. Yes, Question No.3241.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO T.D.P AND T.R.S. PARTIES)

Immediately after the question hour, we will take up the Statement. The Government is ready with the Statement.

(INTERRUPTIONS)

SRI GALI MUDDUKRISHNAMA NAIDU(Nagari): No question hour.

MR.DEPUTY SPEAKER: How can we do that? If you do not know the rules, please go through Rule 38 of the Rules. It says, "The first hour of the sitting of the House shall have question hour".

(INTERRUPTIONS CONTINUED)

This is not correct. You cannot decide as to when to have the question hour and when not to have the question hour. This is not appropriate.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః అధ్యక్షా, అన్ని పార్టీలకు సంబంధించిన గౌరవ సభ్యులు క్వశ్చన్ అవర్ వద్దనుకుంటే దానిని మేం తప్పనిసరిగా గౌరవిస్తాము. బిజినెస్ అడ్వైజరీ కమిటీ ముందు మనం ఏం నిర్ణయం చేశామో ఆ విధంగా సభా కార్యక్రమాలను నడుపుకుంటే గౌరవ శాసన సభ్యుల నియోజక వర్గాలకు సంబంధించిన ప్రశ్నలు, రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రశ్నలు క్వశ్చన్ రూపేణా చర్చించడానికి అవకాశముంటుంది.

(టి.డి.పి, టి.ఆర్.ఎస్ సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ డి. శ్రీధర్‌బాబుః నేను చెబుతున్నాను కదా I am making an appeal. ఈ రోజు సమస్య తీవ్రతను బట్టి మేం కూడా అర్థం చేసుకునే గత రెండు రోజుల నుంచి కూడా ప్రయత్నం చేసేదేమిటంటే ముందుగా విద్యార్థులపైన కేసుల ఎత్తివేతకు సంబంధించి స్టేట్‌మెంట్‌నిచ్చి వెంటనే రైతుల సమస్యలపైన గానీ విద్యార్థుల సమలస్యలపైన గానీ స్పందిద్దామని వేచి చూస్తుంటే ప్రతిపక్షాలకు సంబంధించిన వారు ఎవ్వరు కూడా సహకరించకపోవడం చాలా బాధాకరం.

(టి.డి.పి, టి.ఆర్.ఎస్ సభ్యుల నుంచి అంతరాయం )

MR.DEPUTY SPEAKER: You don't want question hour? మీ పార్టీ తరఫున ఎవరు మాట్లాడతారండీ? There are so many of them on their legs. Who is going to speak on behalf of your party? Specifically whether you want question hour or not Muddu Krishnama Naidu Garu?

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడుః అధ్యక్షా, అసెంబ్లీ సమావేశాలకు ముందు ముఖ్యమంత్రి గారి సమక్షంలో బిజినెస్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ పెట్టుకున్నాం. అందులో మేం చెప్పిన విషయమేమిటంటే రెండు ముఖ్యమైన అంశాలపైన చర్చించాల్సిన అవసరమున్నది అవి ఏమిటంటే (1) తెలంగాణ, సమైక్యాంధ్ర ఉద్యమాలలో విద్యార్థులపైన పెట్టిన కేసులు ఎత్తివేయాలని (2) రైతుల సమస్యల గురించి చర్చించాలి కనుక క్వశ్చన్ అవర్ వద్దనుకున్నాం. గత రెండు రోజులుగా సభా సమయం వృథా అయిపోయింది. కనీసం ఈ రోజైనా ప్రభుత్వం తరఫునుంచి విద్యార్థులపైన ఉన్న కేసులను ఎత్తివేసినట్లుగా స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. దాని తర్వాత రైతుల సమస్యల గురించి చర్చించుకుందాం, క్వశ్చన్ అవర్ మాకొద్దని అన్నాం, బిజినెస్ అడ్వైజరీ కమిటీలో కూడా అందరూ ఒప్పుకున్నారు కాబట్టి క్వశ్చన్ అవర్ అవసరం లేదు. ముందుగా ప్రభుత్వం తరఫునుంచి స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత రైతుల సమస్యల గురించి చర్చించుకుందాం.

MR.DEPUTY SPEAKER: Muddu Krishnama Naidu Garu, I asked you very clearly as to what is your opinion about question hour. మీ పార్టీ స్టాండ్ మీరు చెప్పండి. I have taken your opinion.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్)ః అధ్యక్షా, మమ్మల్ని నిందించడం సరికాదు. విద్యార్థులపైన ఉన్న కేసుల ఎత్తివేత గురించి మేం మొదటిరోజే ప్రభుత్వం తరఫునుంచి స్టేట్‌మెంట్ ఇవ్వమని అడిగాం కానీ

ప్రభుత్వం ఈ విషయంలో వైఫల్యం చెందింది, ప్రభుత్వమే కాలయాపన చేసి బ్లేమ్ మాత్రం మా మీద నెట్టేస్తున్నారు. రెండవది, క్వశ్చన్ అవర్‌కు ఎవరూ వ్యతిరేకం కాదు. కానీ, ఇప్పుడున్న ఈ పరిస్థితులలో అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు ఇంక్లూడింగ్ కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా ఫీలవుతున్న సమస్య విద్యార్థులపైన పెట్టిన కేసులను ఎత్తివేయడం.

ఇంకొకటి రైతు సమస్యలు అనేది చాలా తీవ్రమైన అంశం కనుక తప్పనిసరిగా ఇవ్వాళ క్వశ్చన్ అవర్‌ను సస్పెండ్ చేసి వెంటనే విద్యార్థులపైన పెట్టిన కేసుల ఎత్తివేతకు సంబంధించి ప్రభుత్వం తరఫునుంచి ప్రకటన చేసిన తర్వాత రైతాంగం సమస్యల గురించి చర్చ చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ బి. సత్యానందరావు (కొత్తపేట): అధ్యక్షా, బిజినెస్ అడ్వైజరీ కమిటీలో రైతాంగం సమస్యల గురించి చర్చ చేపట్టాలని అంతా నిర్ణయం తీసుకోవడం జరిగింది. తదుపరి విద్యార్థులపైన కేసుల ఎత్తివేతకు సంబంధించి స్టేట్‌మెంట్ అడిగారు, దాని మీద ప్రభుత్వం తరఫునుంచి స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. క్వశ్చన్ అవర్ లేకుండానే రైతుల సమస్యల గురించి చర్చ టేకప్ చేద్దామని ఆ రోజు అనుకున్నారు కనుక ముందుగా విద్యార్థులకు సంబంధించి స్టేట్‌మెంట్‌నిచ్చిన వెంటనే రైతాంగం గురించి చర్చ చేపడితే బాగుంటుంది. క్వశ్చన్ అవర్ సస్పెండ్ చేసి స్టేట్‌మెంట్ తీసుకుని తర్వాత రైతాంగం సమస్యల గురించి చర్చ టేకప్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Our party's demand is that the question hour should be taken up because we have already lost question hour for two precious days. You can finish the question hour in an hour. A very important question of our party, Mecca Masjid blast is listed today. We want the question hour to be taken up. We made one demand. We have also given an Adjournment Motion about the cases of the Muslims to be withdrawn. That was not addressed. At least, history sheets and rowdy sheets should be closed. We want the question hour to be taken up.

శ్రీ జి. మల్లేష్(బెల్లంపల్లి): అధ్యక్షా, మన చట్ట సభల పట్ల, శాసనసభ, పార్లమెంట్ జరుగుతున్న తీరుతెన్నుల పట్ల ప్రజలలో ఒక విధమైన భావన ఏర్పడింది. రెండు రోజుల సమావేశాల సమయం వృధా అయిపోయింది. ప్రధానంగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమిటంటే భేషజాలకు పోవాల్సిన అవసరం లేకుండా క్వశ్చన్ అవర్‌ను డ్రాప్ చేసి విద్యార్థులకు సంబంధించిన కేసుల విషయంలో స్టేట్‌మెంట్‌నిచ్చి వెంటనే రైతుల సమస్యల గురించి చర్చ చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడ): అధ్యక్షా, రెండు ప్రధానమైన సమస్యలపైననే ఈ శీతాకాల సమావేశాలలో మనం చర్చిద్దామని అనుకున్నాం కానీ రెండు రోజులు సభా సమయం వృధా అయిపోయింది. సభ్యులు ఎవరు ఏం మాట్లాడినా కూడా సభను సజావుగా నడిపించాల్సిన బాధ్యత మీపైన ఉన్నది. ఇప్పుడు క్వశ్చన్ అవర్ లేకుండానే డైరెక్టుగా విద్యార్థులపైన కేసుల ఎత్తివేత గురించి స్టేట్‌మెంట్‌ను ఇవ్వమనండి. దాని తర్వాతనే రైతుల సమస్య గురించి చర్చించుకుందాం.

శ్రీ జి. కిషన్‌రెడ్డి(అంబర్‌పేట): అధ్యక్షా, తేది. 09-12-2010 న జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీలో తీసుకున్న నిర్ణయమేమిటంటే రైతాంగానికి సంబంధించిన సమస్యలు చాలా ప్రాధాన్యత కలిగి ఉన్నాయి. రాష్ట్రంలోని రైతులందరు కూడా ప్రభుత్వం తరఫునుంచి ఏ రకమైన చర్యలు తీసుకుంటారని

ఎదురుచూస్తున్నారు. కాబట్టి మనందరం కూడా క్వశ్చన్  అవర్ రద్దు చేసి మొదటి రోజే రైతుల సమస్యల గురించి చర్చిద్దామని బిజినెస్ అడ్వైజరీ కమిటీలో నిర్ణయించుకున్నాము. కానీ, ఉద్యమాలకు సంబంధించిన కేసుల రద్దు విషయంలో సమస్య రావడంతో రైతుల సమస్యల గురించి చర్చించలేదు.  కాబట్టి నేను మా పార్టీ తరఫునుంచి మిమ్మల్ని కోరేదేమిటంటే  వెంటనే తెలంగాణ, సీమాంధ్రకు సంబంధించిన విద్యార్థుల కేసుల రద్దు విషయంలో హోం మినిష్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత వెంటనే మనం ముందుగా తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈరోజు  రైతాంగానికి సంబంధించిన సమస్యలను క్వశ్చన్ అవర్ రద్దు చేసి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

ఉ.10-00

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు (అనుబంధం-1)

MR. DEPUTY SPEAKER :  It is already 10-00 a.m. All questions are deemed to have been answered except LAQ No16 (3257).

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాల కొనసాగింపు గురించి

(Interruptions from M.I.M. Party)

I have taken the opinion of the Members.

( Interruptions )

It is a rare circumstance.

SRI AKBARUDDIN OWAISI: Sir, I am putting this question relating to the Bomb Blast in Mecca Masjid since 2007 but it never comes up.

MR. DEPUTY SPEAKER : Mr. Owaisi, You can come in a different form,  I will accommodate you.

SRI AKBARUDDIN OWAISI:  Sir, innocent Muslims were arrested, beaten up and tortured following the said Bomb Blast.

MR. DEPUTY SPEAKER: I will accommodate that; please come in a different form.

SRI AKBARUDDIN OWAISI :  Sir, no one comes to our rescue and justice is not being done to us.  No constructive business is being taken up in the House.

MR. DEPUTY SPEAKER:- The mood of the House is very clear towards going into the Short Discussion, or the Statement being placed by the Minister.

SRI AKBARUDDIN OWAISI: Sir, you please suspend us and throw us out of the House. We will go away.

MR. DEPUTY SPEAKER : Please resume your seats.

SRI AKBARUDDIN OWAISI: Sir, if the House is not interested in the problems of the Muslims, it's alright. 100 innocent Muslim youth were arrested and tortured. This is highly improper.

MR. DEPUTY SPEAKER : Mr. Owaisi, we should go with the mood of the House. I will allow that if you come in a different form. I will give priority to it.

SRI AKBARUDDIN OWAISI: Sir, you should take it up tomorrow. You have always been saying that this question is deemed to have been answered. This is the third time when you said that this question is deemed to have been answered. Sir you can take it up tomorrow.

MR. DEPUTY SPEAKER: It is a very unfortunate situation. It is a rare circumstance where the question hour is being put aside. Only in exceptional circumstances, the question hour is put aside. I have agreed because most of the members in the House are in the mood .

SRI AKBARUDDIN OWAISI: Hon'ble C.M. had also promised that this question will be taken up today.

MR. DEPUTY SPEAKER: Mr. Owaisi, please give me the question, I will have it posted immediately on the next working day.

SRI AKBARUDDIN OWAISI: Sir, If the House is not interested in our issue, no problem Sir, you can suspend us.

MR. DEPUTY SPEAKER: Let us take it up on $15^{th}$ . It will be on the question hour on $15^{th}$.

SRI AKBARUDDIN OWAISI: The Hon'ble C.M. had stood up earlier and promised to take up the Question Hour today.

MR. DEPUTY SPEKER : Tomorrow's questions are already printed and circulated. So, let us take it up on day-after.

SRI AKBARUDDIN OWAISI: Sir, You have got the authority to take it up. You can do it Sir.

MR.DEPUY SPEAKER: Alright. I will examine. Please go back to your seats. Statement from the Hon'ble Minister for Home.

Please circulate the copies of the statement to all the Members.

You can start reading. In the meanwhile, copies of the statement will be circulated to the Members.

Mr. Secretary, Please ensure that copies are given to all the members.

శ్రీ ఆర్.చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి) (మైక్ లేకుండా) : అధ్యక్షా, ప్రభుత్వం పనిచేస్తోందా? లేదా? స్టేట్‌మెంట్ కాపీలను సభలో పెట్టలేదు. ఇదేం ప్రభుత్వం అని అడుగుతున్నాను. ప్రభుత్వం కన్‌ఫ్యూజన్‌లో ఉంది.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: The House is adjourned for 5 minutes.

Then the House was adjourned for five 5 minutes at 10-05 a.m.

ఉ.10.10

(సభ తిరిగి ఉ. 10.10 గంటలకు ప్రారంభమయింది- గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## ప్రకటన

## ప్రత్యేక తెలంగాణ మరియు సమైక్యాంధ్ర ఉద్యమాల సందర్భంగా నమోదైన కేసుల ఉపసంహరణపై గౌ. హోమ్ మంత్రి ప్రకటన

శ్రీమతి పి.సబితా : అధ్యక్షా, ప్రత్యేక తెలంగాణ మరియు సమైక్యాంధ్ర ఉద్యమాల నేపథ్యంలో మొత్తం 8047 మందిపై 1667 కేసులు డిసెంబర్,2009 నుండి సెప్టెంబర్,2010 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా నమోదు కావడం జరిగింది.

సమైక్యాంధ్ర, తెలంగాణా ఉద్యమాలలో యువకులు మరియు విద్యార్థులు అనుకోని విధంగా క్షణికావేశంలో, హింసాత్మక ఘటనలలో పాల్గొన్నారని, మరియు ఇదొక భావోద్వేగాలకు సంబంధించిన సున్నితమైన అంశం కావడం చేత వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని అనేక రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని అభ్యర్థించడం జరిగింది.

యువకులు మరియు అభ్యర్థుల భవిష్యత్తు, ఉద్యోగావకాశాలను ఒకవైపు మరియు తక్షణమే శాంతిభద్రతలు కాపాడే అంశం మరొక వైపు దృష్టిలో ఉంచుకుని ఈ విషయంపై ప్రభుత్వం సానుకూలమైన ఆలోచన చేసి నేరాల స్వభావం మరియు తీవ్రతను బట్టి కేసులను ఉపసంహరించుకోవాలని నిర్ణయించడం జరిగింది.

**ఈ అంశంలో భాగంగా కేసులన్నింటినీ నేరం యొక్క తీవ్రతను బట్టి రెండు విభాగాలుగా వర్గీకరించడం జరిగింది.**

1. మొదటి విభాగంలో సాధారణ తీవ్రతగల నేరాలైన 1) రాస్తారోకోలు, రైలు రోకోలు, 2) రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యానాలు చేసి హింసను ప్రేరేపించడం, 3) నిషేధాజ్ఞలను ఉల్లంఘించడం, 4) జాతీయ నాయకుల విగ్రహాలను అవమానపరచడం, 5) ఆత్మహత్యా ప్రయత్నాలు చేయడం వంటి నేరాలు .

2. రెండో విభాగంలో మరింత తీవ్రతరమైన నేరాలు అనగా ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేయుట, ప్రభుత్వ ఉద్యోగులపై దాడి మొదలుగునవి.

యువకులు మరియు విద్యార్థుల చదువు, ఉద్యోగ అవకాశాలను దృష్టిలో పెట్టుకుని, వారి శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వం విద్యార్థులు, ఉద్యమకారులపై పెట్టిన సాధారణ కేసులను ఉపసంహరించాలని నిర్ణయించడం జరిగింది. 411 మంది ప్రమేయం ఉన్న 182 కేసులను పోలీసు దర్యాప్తు సమయంలో మూసివేయడం జరిగింది. 2025 మందికి ప్రమేయం ఉన్న 383 కేసులను కోర్టు నుండి ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. మొత్తంగా 2436 వ్యక్తులపై 565 కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకోవడం లేదా ఎత్తివేయడం జరుగుతుంది.

అంతేగాకుండా తీవ్రమైన కేసులతో ప్రమేయం ఉన్న మిగిలిన కేసులను పరిశీలించడం జరుగుతుంది.

ఈ సందర్భంగా యువకులు మరియు విద్యార్థులు ఇకముందు ఎటువంటి హింసాత్మక ఘటనలకు పాల్పడకుండా ఉండి మిగిలిన కేసు ఉపసంహరణలో ప్రభుత్వానికి తమ వంతు సహకారం అందించాల్సిందిగా ప్రభుత్వం యువతకు మరియు విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నది.

## హోం మంత్రి ప్రకటనపై – చర్చ

డాక్టర్ నాగం జనార్థన రెడ్డి(నాగర్ కర్నూలు): సార్, మీరు రెండు పేజీల స్టేట్‌మెంట్ కోసం హౌస్‌ను అడ్జర్న్ చేస్తే మేమేమనుకున్నామంటే ప్రభుత్వం ఈ రోజు ఎన్ని కేసులున్నాయి, కేసుల వివరాలేమిటి, ఏమేమి సెక్షన్స్ ఉన్నాయి మొత్తం వివరాలన్నీ సభ ముందుంచుతుందని, ఆ వివరాలన్నీ సమగ్రంగా ఈ సభ కు తెలియచేస్తారని ఆశించాము. కాని ఈ స్టేట్‌మెంట్ అసమగ్రంగా ఉంది. దీనిలో ఎన్ని కేసులున్నాయి, వాటి గ్రావిటీ ఏమిటి, వాటికి సంబంధించి ఎలాంటి వివరాలు కూడా దీనిలో పొందుపరచలేదు. కావాలంటే అన్ని వివరాలతో మళ్లీ సమగ్రంగా ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. దీనితో ఏ ఫలితం లేదు. ఎవరికీ ఏమీ తెలియడం లేదు. దీనిలో మొదటి విభాగం అని, రెండవ విభాగం అని విభజించారు. మొదటి విభాగంలో రాస్తా రోకోలు, రైల్ రోకోలు అన్నారు. రెండవ విభాగంలో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యానాలు చేసి హింసను ప్రేరేపించడం, నిషేధాజ్ఞలను ఉల్లంఘించడం, జాతీయ నాయకుల విగ్రహాలను అవమానపరచడం, ఆత్మహత్యా ప్రయత్నాలు చేయడం వంటి నేరాలు. రెండవ విభాగంలో మరింత తీవ్రమైన నేరాలు అనగా ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేయుట, ప్రభుత్వ ఉద్యోగులపై దాడి మొదలగునవి.

సార్, గతంలో రాష్ట్రంలో ఇంతకంటే విధ్వంసాలు సృష్టించిన కేసులను ఎత్తివేసిన ఘటనలు లేవా? అంతకంటే తీవ్రమైనవా ఇవి? దీనిలో గోప్యమేముంది? విద్యార్థులు ప్రత్యేక రాష్ట్రం కోసం ఇక్కడ చేయవచ్చు, సమైక్యాంధ్ర కోసం అక్కడ చేయవచ్చు. రెండు ప్రాంతాలలోని విద్యార్థులు చేసినవో లేకపోతే ఉద్యమకారులు చేసినవో లేక ప్రజా సంఘాలు చేసినవో...... ఆ కేసుల్లో మోటివ్ ఏమీ లేదు. ముఖ్యంగా నేను ఇవ్వాళ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చేదేమంటే అక్కడ ఊరేగింపులు తీస్తుంటే లాఠీ చార్జ్ చేసి, రబ్బర్ బుల్లెట్‌లతో ఫైరింగ్‌లు చేసినప్పుడు....... సరే....... కొంతమంది విద్యార్థులు ఉద్రేకానికి లోనై రాళ్లు విసిరితే వాళ్ల మీదసెక్షన్ 307 క్రింద కేసులు పెడతారా? సెక్షన్ 307 క్రింద కేసులు పెట్టడానికి ఆ ఊరేగింపులో వాళ్ల దగ్గర్నుంచి ఏవైనా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారా? రివాల్వర్లు లేకపోతే కత్తులు,కఠార్లు వాళ్ల నుండి

తీసుకుపోయారా? కేసులు పెట్టిన పోలీసు అధికారుల మీద చర్యలు తీసుకోవలసింది పోయి అనవసరంగా మా విద్యార్థుల మీద చర్య తీసుకుంటే వాళ్ల చదువు మొత్తం పోతుంది. అందులో పాల్గొన్న విద్యార్థుల్లో ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీలున్నారు. ఎస్సీ ఎస్టీల మీద అట్రాసిటీస్ కేసులు పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. సిగ్గు చెందాల్సిన విషయం సార్ అది. చాలా సిగ్గు చేటైన విషయమది. ఎస్సీ, ఎస్టీ ఆడపిల్లల మీద కూడా అట్రాసిటీస్ కేసులు పెట్టారు. ఈ రోజు మేం కోరేది ఒకటే. విద్యార్థులకు ఏమైనా ఉద్దేశముందా? వాళ్లు పోలీసుల్ని కాని, ఎవరినైనా కాని చంపడానికి పోయారా? ఎక్కడ ఆస్తుల్ని ధ్వంసం చేశారు? 307 సెక్షన్ క్రింద పెట్టిన కేసుల్లో ఏయే ఆయుధాలు రికవరీ చేశారో ఆ వివరాలకు సంబంధించిన సమాచారం సభ ముందుంచండి.

మేం 1969లో ఈ రాష్ట్రంలో జరిగిన ఎజిటేషన్‌లో పార్టిసిపేట్ చేశాము. ఆనాడు కాంగ్రెస్సే అధికారంలో ఉన్నది.

(తనకు మాట్లాడడానికి అవకాశమివ్వాల్సిందిగా కార్మిక శాఖ మంత్రి శ్రీ దానం నాగేందర్ కోరుతూ సభకు అంతరాయం కలిగించసాగారు )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మినిస్టర్ గారూ, ఆయనను కంక్లూడ్ చేయనివ్వండి. Let him conclude....... దయచేసి కూర్చోండి.. .....

డాక్టర్ నాగం జనార్థన రెడ్డిః అధ్యక్షా, మేం ఒకటే కోరుతున్నాము. ముఖ్యమంత్రి గారు ఇంటర్వీన్ అయి సభా సమయం వృథా కాకుండా కేసులను ఎత్తివేస్తామని ఒక ప్రకటన చేయమనండి. ఆనాడు వంగవీటి రంగా హత్య తరువాత ఎన్నో కోట్ల రూపాయల ఆస్తులు ధ్వంసమైనాయి. ఎన్నో విధ్వంసాలు జరిగాయి. ఆ కేసుల్ని ఎత్తివేయలేదా ఈ ప్రభుత్వం? కడకు వాళ్ల పార్టీకి చెందిన శాసనసభ్యులు శ్రీ నర్సిరెడ్డి గారిని హత్య చేసిన వారిపై కూడా కేసుల్నిఎత్తివేసిన సంఘటనలున్నాయి. ఏమి గ్రావిటీ ఉంది ఈ కేసుల్లో? రాజీవ్ గాంధీ గారి హత్య జరిగిన సందర్భంలో ఆ రోజున ఎన్‌టీరామారావు గారి థియేటర్ల మీద జరిగిన దాడులకు సంబంధించిన కేసులను కూడా ఎత్తేయడం జరిగింది. దానికి బాధ్యులైన ఏ ఒక్కరి మీదా కేసులను కొనసాగించలేదు. అట్లాగే గౌరు వెంకటరెడ్డి గారి మీదున్న మర్డర్ కేసులను కూడా విత్‌డ్రా చేయడం జరిగింది. విధ్యార్థుల ఉద్యమంలో attempt to murder లేదు. వాటికి సంబంధించి ప్రభుత్వం దగ్గర ఏ ఆధారాలూ లేవు. అన్ని కేసుల్ని బేషరతుగా విత్‌డ్రా చేసుకుంటామని తక్షణం ఒక ప్రకటన చేయవలసిందిగా మేం ముఖ్యమంత్రి గారిని ఒకటే డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి గారు ఆ విధంగా ఒక ప్రకటన చేస్తే అందరూ సంతోషిస్తారు. ఆ వెంటనే మనం రైతులకు సంబంధించిన చర్చ కూడా చేపట్టవచ్చు. ముఖ్యమంత్రి గారికి నేను సవినయంగా మనవి చేసేదేమంటే మా విద్యార్థులు ఈ రోజున హాస్టళ్లు వదిలిపెట్టి చదువుకోకుండా వివిధ ప్రాంతాల్లో తలదాచుకొంటూ నిద్ర కూడా పోలేని పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు ఒక సంవత్సరం నుండి వారి చదువులు పోయే పరిస్థితి ఏర్పడింది. మా విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా వారి చదువులను కాపాడి, వారు నిద్రపోయే పరిస్థితిని కల్పించవలసిందిగా కోరుతున్నాను. వారి మీద పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేస్తున్నామని ఏకవాక్య తీర్మానం పెట్టి మనం యునానిమస్‌గా అడాప్ట్ చేసుకుందామని మేం డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ బి. సత్యానంద రావుః అధ్యక్షా, రాష్ట్రంలో జరిగిన ఉద్యమాల నేపథ్యంలో కేసుల ఉపసంహరణకు సంబంధించి 1667 కేసుల్లో 1130 కేసులను 4878 మందిపై ఎత్తివేయడానికి నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామం. కాని మంత్రి గారి స్టేట్‌మెంట్‌లో మొదటి విభాంగం, రెండవ విభాగం అంటూ కేసులను డివైడ్ చేశారు. వాటిలో 537 కేసులు రెండవ విభాగం లోకి వస్తాయా తెలియజేయాలని మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.10.20

ఈ 537 కేసులకు సంబంధించి ఇంకా ఇంచుమించు 3175 మంది మీద కేసులు ఉన్నట్లుగా ఈ స్టేటుమెంటు ద్వారా తెలియవస్తోంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, ప్రాంతాలకు అతీతంగా ఉద్యమాల నేపథ్యంలో వచ్చిన ఈ కేసులను, విద్యార్థుల భవిష్యత్తు రీత్యా, ప్రభుత్వం విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుందనే అభిప్రాయాన్ని అందరూ వ్యక్తం చేస్తున్నారు. అందులో యస్సీలున్నారు, యస్టీలున్నారు, మహిళలున్నారు. మిగిలిన కేసుల విషయంలో – అవి రెండో విభాగంలో ఉన్నాయో, లేక మొదటి విభాగంలో ఉన్నాయో స్పష్టం చేస్తూ, అతి తీవ్రమైన కేసులుంటే తప్ప, విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి, ఇది సున్నితమైన సమస్య కాబట్టి, వారు వీరు అనే భేదం లేకుండా విద్యార్థులపై వున్న మిగతా కేసుల విషయంలో సానుకూలంగా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం . గతంలో precedents ఉన్నాయి. వంగవీటి రంగా గారి హత్య అనంతరం నమోదైన కేసులు, అదే విధంగా రాజీవ్‌గాంధీగారి హత్యానంతరం నమోదైన కేసులన్నింటినీ విత్‌డ్రా చేసిన సందర్భాలున్నాయి. ఇది కేవలం విద్యార్థులకు సంబంధించిన విషయం కాబట్టే కోరుతున్నాం, వారి భవిష్యత్తు రీత్యా మిగతా కేసుల విషయంలో కూడా త్వరితగతిన సానుకూలంగా ఒక నిర్ణయం తీసుకుని వాటిని విత్‌డ్రా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం .

శ్రీ టి. హరీష్‌రావుః సార్, ఈ రోజు ప్రభుత్వం ఇచ్చిన స్టేటుమెంటును చూస్తుంటే – కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉంది. వీళ్లు చేసిందేమీ లేదు. ఈ స్టేటుమెంటు ఇవ్వడానికి దాదాపు ఒక సంవత్సరం టైము తీసుకున్నారు. రెండు రోజుల నుంచి సభలో ఈ స్టేటుమెంటు ఇవ్వడానికి దాగుడుమూత లాడుతూ, మేము సిద్ధంగా ఉన్నామని చెబుతూనే ఏమి చేశారు సార్? కేసులు ఎత్తేసింది 25 శాతమైతే, కేసులు పెట్టింది 75 శాతం . కేసులన్నీ కూడా అక్రమ కేసులే, విద్యార్థులకు సంఘటనతో సంబంధం లేని కేసులు పెట్టడం జరిగింది. ఉదాహరణకు ఎర్రోళ్ల శ్రీనివాస్ అనే మా టిఆర్‌యస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నవంబర్ 29 వ తేదీన సిద్దిపేటలో నాతోబాటు దీక్షా శిబిరం దగ్గర ఉన్నారు. ఆ విద్యార్థి మీద – హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్శిటీలో ఉన్నట్లుగా, Attempt murder case క్రింద, దాడి చేసిన కేసు క్రింద అతని మీద సెక్షన్ 307 క్రింద కేసు పెట్టడం జరిగింది. అదే విధంగా వేణుగోపాల్‌రెడ్డి అనే విద్యార్థి ఉస్మానియా యూనివర్శిటీలో ఆత్మహత్య చేసుకున్నపుడు – ఆ సమయంలో రాజారామ్ యాదవ్ అనే ఒక విద్యార్థితోబాటుగా గెల్లి శ్రీనివాస్ మరియు ఇతర విద్యార్థులందరూ కూడా నిజామాబాద్ జిల్లా కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలలో పాదయాత్రలో ఉన్నపుడు, వేణుగోపాల్‌రెడ్డి సంఘటన ఉస్మానియా యూనివర్శిటీలో జరిగినపుడు, ఆ పిల్లలు ఇక్కడ ఉన్నట్లుగా, పోలీసుల మీద దాడి చేసినట్లుగా, హత్యానేరం క్రింద కేసులుపెట్టి ఆ పిల్లలను ఈ రోజు జైళ్లలో పెట్టారు. రాజారామ్ యాదవ్ 30 రోజుల నుంచి ఈ రోజు వరకూ జైలులోనే ఉన్నారు. ఒకటి, రెండు ఉదాహరణలు చెబుతున్నాను సార్. ఇవన్నీ కూడా అక్రమ కేసులే . ఉద్దేశపూర్వకంగా, తెలంగాణా ఉద్యమాన్ని అణచివేయడానికి పెట్టిన కేసులు . సీమాంధ్ర పోలీసు అధికారులు పెట్టిన కేసులు, ఆ రోజు అక్కడ

ఉన్నటువంటి డిసిపి గానీ, జాయింట్ కమిషనర్ గానీ, కమిషనర్ గానీ, అప్పుడున్న ముఖ్యమంత్రి గారు వీళ్లందరూ కూడబలుక్కుని కేసులు పెట్టడం జరిగింది. అధ్యక్షా, ఈ ప్రభుత్వాన్ని ఒక మాట అడుగుతున్నాను. ఈ రోజు ఈకేసులన్నీ ఎత్తేయాలని అడిగితే, అదేదో పెద్ద లీగల్ సమస్య ఉంటుందని, ఇక్కడ ఏదో పెద్ద సమస్య ఉందని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఈ రాష్ట్రంలో ఇది కొత్తగా జరుగుతున్నదేమీ కాదు. వంగవీటి రంగా గారి హత్యానంతరం రూ.14వందల కోట్ల ఆస్తి విధ్వంసం జరిగింది. గృహ దహనాలు జరిగాయి, లూటీ జరిగింది, మొత్తం బస్సులన్నింటినీ తగలబెట్టారు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చెన్నారెడ్డిగారు ఇదే సభలో ఒక స్టేటుమెంటు ద్వారా మొత్తం కేసులను ఉపసంహరించుకున్న సందర్భాలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. హత్యలు కూడా జరిగాయి. నిజంగా మనుష్యులు చంపబడ్డారు. అటువంటి కేసులే ఉపసంహరించుకున్నారు. ఈ నాడు మా విద్యార్థులు అలాంటివేమీ చేయలేదు అధ్యక్షా! రాజీవ్‌గాంధీగారి హత్యానంతరం గానీ, ఇందిరాగాంధీగారి హత్యానంతరం గానీ ఎన్నో కేసులను ఉపసంహరించుకున్న సందర్భాలున్నాయి. గౌరు వెంకటరెడ్డిగారు హత్యానేరం క్రింద జైలులో ఉంటే అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డిగారు వారిని విడుదల చేయడం జరిగింది. రామసుబ్బారెడ్డి....... అధ్యక్షా, కొన్ని ఉదాహరణలు చెబుతున్నాను. నేను ఒట్టిగా చెప్పడం లేదు. సమాచార హక్కు చట్టం క్రింద వివిధ జిల్లాలలో పోలీసు అధికారులకు నెల రోజుల క్రింద సమాచారం కోసం పంపితే.. ఇదిగో ఇన్ని కేసులు ఈ రాష్ట్రంలో ఉపసంహరించుకున్నారు. గత 20 సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో ఎన్ని క్రిమినల్ కేసులు ఉపసంహరించుకున్నారనే దానికి సంబంధించి 23 జిల్లాల నుంచి పోలీసుల నుంచి సమాచారం తెప్పించాను. ఈ రాష్ట్రంలో కొన్ని వేల కేసులు ఉపసంహరించిన సందర్భాలున్నాయి. ఈ రోజు అమాయకులైన మా విద్యార్థుల మీద ఈ కేసులు ఉపసంహరించుకోమంటే ప్రభుత్వం అనవసరంగా పట్టింపులకు, భేషజాలకు పోతోంది. డిసెంబర్ 31 తర్వాత ఉద్యమాన్ని అణచివేయాలనే ఉద్దేశంతో, ఉద్దేశపూర్వకంగానే ఈ నాడు కేసులను కొనసాగించడానికి ప్రయత్నం చేస్తున్నారు. నిజంగా తప్పు చేస్తే శిక్షించండి. చేయని తప్పుకు ఈ రోజు విద్యార్థులు జైలులో ఉన్నారు. సుమన్ అనే మా విద్యార్థి మీద 110 కేసులు పెట్టారు. 110 కేసులకు సంబంధించి ఆ విద్యార్థి ఎప్పుడు బెయిల్ తీసుకోవాలి, ఎప్పుడు బయటకు రావాలి? ఉస్మానియా యూనివర్శిటీకి పోయి ఎప్పుడు చదువుకోవాలి? బెయిల్‌కు రూ.10వేలు కట్టమంటున్నారు అధ్యక్షా! 110 కేసుల్లో బెయిల్ తీసుకుంటే ఆ విద్యార్థి రూ.11లక్షలు కట్టాలి. ఒక దళిత విద్యార్థి రూ.11లక్షలు కట్టగలుగుతాడా అధ్యక్షా? ఆ విద్యార్థి జైలు నుంచి బయటకు రాగలుగుతాడా? గతంలో ప్రతిపక్షనాయకునిగా ఉన్న రాజశేఖర్‌రెడ్డిగారి మీద కూడా కేసులుండె . వారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ కేసులను ఉపసంహరించారు. అలా చెప్పుకుంటే చాలా ఉన్నాయి . నాదెండ్ల భాస్కర్‌రావు గారు – యన్.టి.రామారావు గారిని పదవి నుంచి దించేసినపుడు కూడా ఈ రాష్ట్రంలో చాలా అల్లర్లు జరిగాయి. తిరిగి యన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని కేసులను కూడా ఉపసంహరించుకున్న సందర్భాలున్నాయి. కాంగ్రెస్‌పార్టీకి చెందిన కొణతల రామకృష్ణగారు గత సభలో మంత్రిగా ఉండె . వారి మీద ఉన్న క్రిమినల్ కేసులను ఉపసంహరించుకున్న సందర్భాలున్నాయి. జక్కంపూడి రామ్మోహన్ గారి మీద ఉన్నాయి, గండి బాబ్జీగారి మీద వున్నాయి, జ్యోతుల నెహ్రూ గారి మీద ఉన్నాయి. పరిటాల రవి హత్యానంతరం కూడా అనంతపురం జిల్లాలో ఎన్నో బస్సులను తగలబెట్టారు. ఇన్ని రకాల సంఘటనలలో వీళ్లందరి మీద కేసులు ఉపసంహరించిన సందర్భాలున్నాయి.

(టిడిపి సభ్యులు శ్రీ డి. నరేంద్రకుమార్ నుంచి అంతరాయం)

ఇక్కడ నాదగ్గర ఉన్న సమాచారంలో మొత్తం కేసులను ఉపసంహరించినట్లుగా ఉంది. నేను కోరుతున్నది ఒక్కటే అధ్యక్షా! దయచేసి ప్రభుత్వం భేషజాలకు పోవద్దు . ఈ రోజు మా టిఆర్‌యస్ పార్టీ పక్షాన మేము కోరుతున్నదొక్కటే. ఆ నాడు చిదంబరం గారు చెప్పినపుడు – దశల వారీగా కేసులను ఎత్తేస్తామని గానీ, కొన్ని కేసులను ఎత్తేస్తామని గానీ వారు చెప్పలేదు. కేసులన్నీ ఎత్తేస్తామని ఆ రోజు చిదంబరంగారు స్పష్టంగా చెప్పారు. మీ కేంద్ర ప్రభుత్వమే, మీ కేంద్ర హోంమంత్రిగారే చెప్పడం జరిగింది. దానికి మీరు కట్టుబడి ఉండాలి. మొత్తం కేసులను బేషరతుగా, ఎటువంటి చర్చ లేకుండా ఎత్తేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. మా విద్యార్థుల మీద కేసులన్నింటినీ ఉపసంహరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఎత్తేయాలని తెలంగాణా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోరుతున్నారు, కేసులన్నీ ఉపసంహరించాలని మీ పార్టీ యంపీలు కోరుతున్నారు. ఈ విషయంపై మీ యంపీలందరూ పోయి చిదంబరం గారిని కలిసిన సందర్భం కూడా ఉంది. మేము కోరేదొక్కటే, ఈ రోజు ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే కేసులన్నీ ఉపసంహరించుకోవాలి. అనవసరంగా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దు . మీరు విద్యార్థుల మీద కేసులు పెట్టి, వారిని మీరు ప్రక్కదారి పట్టిస్తున్నారు. అనవసరంగా విద్యార్థులను జైలుకు పంపితే వారి ఆలోచనలు ప్రక్కదారి పట్టే అవకాశం ఉంటుంది. రాజకీయ నాయకుల మీద, ఇతరుల మీద పెట్టిన కేసులను ఉపసంహరించుకుంటున్నారు . ఈ రోజు విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఉపసంహరించుకోకపోతే వారి భవిష్యత్తు దెబ్బతింటుంది. ఉన్నత విద్యావకాశాలు గానీ, ఉద్యోగావకాశాలు గానీ, విదేశాలకు వెళ్లే అవకాశాలు గానీ వారు కోల్పోవడం జరుగుతుంది. ఈ రోజు ప్రభుత్వం చెప్పిన ప్రకారం తెలంగాణా ప్రాంతంలో అసలు పదిశాతం కేసులు కూడా పోవడం లేదు. ప్రతి కేసులో కూడా ఒక ఐదుగురిని పెట్టి " and others" అని పెడుతున్నారు. మమ్ములను ఇది ఎంతో ఆవేదనకు గురిచేస్తోంది అధ్యక్షా! ఏ విద్యార్థి అయితే ఉద్యమంలో చురుకుగా పాల్గొంటాడో వెంటనే ఆయన్ని అరెస్ట్ చేయాలి, ఆయన్ని కేసులో "and others" లో చూపించాలి, ఇదీ పోలీసులు చేస్తున్న పని. ఎంత దుర్మార్గమంటే అధ్యక్షా, 12గంటలకు పంజాగుట్టలో ఎజిటేషన్ చేస్తే, 12 గంటల 5నిముషాలకు ఆ విద్యార్థి ఉస్మానియా యూనివర్శిటీలో ఉన్నట్లుగా కేసులు పెడుతున్నారు. అంటే ఆ విద్యార్థి ఐదు నిముషాలలో పంజాగుట్ట నుంచి ఉస్మానియా యూనివర్శిటీకి విమానంలో వెళతాడా? ఐదు నిముషాల తేడాలో అమీర్‌పేటలో చేస్తున్నాడని అంటారు, లేకపోతే ఉస్మానియా యూనివర్శిటీలో అంటూ అదే విద్యార్థి మీద కేసులు పెడుతున్నారు. యస్సీ విద్యార్థుల మీద యస్సీ, యస్టీ అట్రాసిటీస్ యాక్ట్ క్రింద కేసులు పెడుతున్నారు. ఇంతకంటె దుర్మార్గం మరొకటి లేదు అధ్యక్షా! ముఖ్యమంత్రిగారేమో నేను హైదరాబాదు విద్యార్థిని అని చెప్పుకుంటున్నారు. హైదరాబాదు విద్యార్థిని అని చెప్పుకునే ఈ ముఖ్యమంత్రి గారు హైదరాబాదు విద్యార్థుల మీద చూపించే ప్రేమ ఇదేనా? అని అడుగుతున్నాం . ఒక హైదరాబాదు విద్యార్థిగా హైదరాబాదు విద్యార్థుల భవిష్యత్తుతో ముఖ్యమంత్రిగారు చెలగాటమాడవద్దు . వారు మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి అయిన తర్వాత సభలో ఈ చర్చ జరుగుతోంది కాబట్టి, ముఖ్యమంత్రిగారు భేషజాలకు పోకుండా ఒక మంచి నిర్ణయం తీసుకోండి , కేసులన్నీ ఉపసంహరించి నిజంగా మీరు హైదరాబాదు విద్యార్థి నాయకుణ్ణి అనిపించుకోండి గానీ, తెలంగాణా విద్యార్థుల మీద అక్రమంగా కేసులు పెడితే ఈ ప్రభుత్వానికి మంచిది కాదు, ఈ ప్రభుత్వానికి మంచి పేరు రాదు, విద్యార్థులు తిరగబడతారు. జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసివుంటుందని మేము హెచ్చరిస్తున్నాం .

ఉ.10.30

SRI AKBARUDDIN OWAISI: Deputy Speaker Sir, I have gone through the Statement given by the Hon'ble Home Minister. The people of the State are concerned,

worried and bothered thinking as to what would be the situation after submission of Sri Krishna Report which is supposed to be on 31st December.

As far as withdrawal of cases are concerned, it is a very good gesture which the Government is lending towards the Telangana agitators. At the same time I would like to know from the Government as to what it is giving a very good message and a supportive message and getting the people of Telangana and agitators closed to the Government. What about the people of Andhra and Rayalseema?. How their concerns, how their security and how their botherations would be addressed. If the Government is giving a very good message to the people of Telangana, at the same time the Government needs to give a very strong message – strongest of the strong message to all the agitators who are going to resort to violence and disturbing the law and order of the State that they would be dealt with strongly. These are the very important things.

If the Government is withdrawing the cases on Telangana agitators, our Party welcomes it. At the same time our Party has demanded that anyone who used the word 'settler' should be prosecuted. That should also be addressed. We are still living in the State of Andhra Pradesh. We are still in the House of Andhra Pradesh Legislative Assembly. If you are lending a support to one Region, the other Region should not be neglected. Their concern should also be addressed.

People are worried what would happen on 31st December. I would like to read the statement which says,

"The first category of offences consists of simple cases such as;

i) Rasta Rokos and Rail Rokos
ii) Making provocative statements instigating violence
iii) Violation of prohibitory orders
iv) Insulting National Leaders by garlanding their statues with objectionable material
v) Attempt to commit suicide."

All these small cases would be withdrawn.

Sir, I would like to know that 15 days back, a case was registered against me alleging that I had given a provocative speech. Is the Government going to withdraw that case also? I would like to know, because they are withdrawing all the cases on the people of Telangana. I am also from Telangana. Does the Government want to withdraw that case? When we had a Rally in Hyderabad, my Learned Friend was saying – one Gentleman was with him the case was booked here – Harish Baba was saying. I was sitting in this House and the case was registered against me in the Charminar Police Station. Will that case also be withdrawn? Mecca Masjid blasts happened here. People agitated in Armour. I have these FIRs from Armour where Mr. Suresh Reddy, the former Speaker hails from. Nine cases were booked on one - one student twelve – twelve cases. Will the Government withdraw these cases also? Nizamabad 21 cases after Mecca Masjid blasts, were booked. Will the Government withdraw these cases also. In Mahabubnagar 21 cases? That is also Telangana Region. Are the Government going to withdraw those cases also. In the recent communal riots, 42 cases were booked against Old City people. I would like to know from the Government as to how more than 15 cases were booked on each person. Our Party had paid Rs. 42.00 lakhs as Bail amount and now the DCP (South) spoke to me last week saying, "Mr. Owaisi - from your Constituency 65 youth are wanted. I will send you the list of those students. Could you please send them?" I am not offending Telangana Rashtra Samithi. But I would like to say that Hyderabad is also a part of Telangana. Old City is also a part of Telangana. Cases were also booked against Muslims in Old City. Why

are you not raising the voice for the people of Old City and Muslims? Why don't you demand that cases should be withdrawn against them also? Everybody comes forward for the votes of Muslims, but none comes forward supporting my demand of withdrawal of cases against Muslims.

I would like to seek clarification from the Hon'ble Home Minister as to the third paragraph in the second page of her Statement which says:

"In the interest of career prospects of youth and students, the Government have decided for withdrawal of all simple cases. They include withdrawal of 383 cases involving 2025 persons from Courts in addition to closure of 182 cases involving 411 persons by the Police during the stage of investigation itself. "

I would like to have clarification on this matter. Do you mean persons or you mean students? Persons mean, anybody can come. Advocates can come. Any person walking can come. Are the only students or everybody? I want a clarification.

Lastly I would like to state that you are doing everything for withdrawal of cases against the students of Telangana, but I would like to ask whether a single Rowdy Sheet or a History Sheet is opened against the students of Telangana? Not even a single Rowdy Sheet or History Sheet is opened. Contrary to this, 400 Rowdy Sheets and History Sheets were opened against the Muslims of Hyderabad.

When a Rowdy Sheet is opened, unless Police Clearance Certificate is issued, Passport will not be issued. They won't get a respectable job to work. Is this the justice to us? Following the Mecca Masjid blast, innocent Muslim youth were arrested, beaten up and tortured. Is it not required that the Government tender an apology to them?

Lastly I want to caution the Government that we have seen a lot of interference by the Judiciary in the political system. I hope this decision of the Government does not come in the way for Judiciary to interfere in the political system. I hope that the Government is very cautious. It is not just to please the people of Telangana. The Government should take proper care for withdrawal of the cases. It should not be like that, somebody goes to the Court and the Court gives Stay Order on this Government Order.

جناب اکبرالدین اویسی: ڈپٹی اسپیکر صاحب! آخر میں میں ہمارے نئے چیف منسٹر صاحب سے یہ کہنا چاہ رہا ہوں کہ وہ ساری چیزوں کو مدنظر رکھتے ہوئے طلباء کے کیسوں کو withdraw کرنے کا حکم جاری کریں۔ ایسا نہ ہو کہ کوئی آپ کے آرڈر کو لے کر کورٹ سے رجوع ہوجائے اور اس پر Stay حاصل کرلے۔ اگر ایسا ہوا تو تلنگانہ کی عوام آپ کو کبھی معاف نہیں کرے گی۔ اس بات کو تلنگانہ والے کہنا بھول گئے تھے، اس لئے میں یہ بات بول رہا ہوں۔ اس کے ساتھ ہی ساتھ آپ آندھرا اور رایلسیما کے لوگوں کے بارے میں بھی سوچئے، اور ان کے تحفظ کے بارے میں بھی سوچئے۔ شہر حیدرآباد میں 31 ڈسمبر 2010ء کے بعد ایسا کوئی بھی واقعہ نہیں ہونا چاہئے جہاں پر آندھرا اور رایلسیما کے لوگوں پر حملہ ہو۔ حال ہی میں گیتا ریڈی میڈم اور شderشید ھر ریڈی صاحب کے گھروں پر حملے ہوئے، میں پوچھنا چاہتا ہوں کہ آپ اس کے بارے میں کیا کاروائی کر رہے ہیں؟ 31 ڈسمبر 2010ء کے بعد ایسا کوئی واقعہ نہیں ہونا چاہئے۔

I hope that the Government gives a strong message to the peace-loving people of the State who want peace in the City and the State. The arrests being made in connection with the recent communal riots in Hyderabad should be stopped, and at least

Rowdy Sheets and History Sheets should be withdrawn. Please don't play with the lives of the Muslims.

I thank you for giving me this opportunity.

శ్రీ జి. మల్లేష్‌ః అధ్యక్షా, సుదీర్ఘ కాలం తరువాత అయినా , విద్యార్థుల మీద పెట్టిల కేసులను ఎత్తివేసే కార్యక్రమానికి ముందుకు వచ్చారు. రెండు రోజుల సమయాన్ని వృధా చేసిన తరువాత మన నూతన ముఖ్యమంత్రి గారి కాలంలో కేసులు ఎత్తి వేయడం అభినందనీయం . అధ్యక్షా, విద్యార్థులు ఈ ఉద్యమాలకు రావడానికి గల బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి? విద్యార్థులు ఎందుకు యూనివర్సిటీలను, కళాశాలలను వదలి పెట్టి వచ్చారనే విషయం తమకు తెలుసు.

ఉ.10.40

తెలంగాణా ఇచ్చేది మేమే, తెచ్చేది మేమే అని కాంగ్రెస్ పార్టీ చెప్పింది. కానీ మీరు ఇవ్వలేదు, తేలేదు. మోసం చేశారు, దగా చేశారు. అందువలన ఉద్రేకానికి లోనైన పిల్లలు ప్రభుత్వం మీద తిరుగుబాటు చేశారు. టి.ఆర్.ఎస్. పార్టీకి సంబంధించిన వారే కాదు అన్ని భావాలు కలిగిన విద్యార్థులున్నారు. వాళ్లకు రాజకీయాలు లేవు. తెలంగాణా కావాలనే సమస్యే చాలా ప్రధానమైన సమస్యగా తీసుకు వచ్చారు. కేవలం కేసులే కాదు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. బహుశా మన భారత పార్లమెంటరీ వ్యవస్థలో ఎన్నడూ విద్యార్థులు అలాంటి ఆత్మహత్యలు చేసుకున్న దాఖలాలే లేవు. ఆందోళనలో చనిపోయిన తోటి సహచరుల కోసం ఉద్యమంలోకి వచ్చారు. వీళ్లు డెకాయిట్లు కారు, మాఫియా గుండాలు కారు. వీళ్లు ఒక లక్ష్యం కోసం పోరాడారు. రాయలసీమలో, తెలంగాణాలో, ఆంధ్రలో అనేక మంది మీద కేసులు పెట్టబడ్డాయి. ఎక్కువ భాగం తెలంగాణాలోని విద్యార్థుల మీద పెట్టారు. నేను మనవి చేసేదేమంటే తెలంగాణాలో గానీ, రాయలసీమలో గానీ, ఆంధ్రలో గానీ ఏ విద్యార్థి మీద కేసులు పెట్టినా ఇంక దాని మీద రెండు, మూడు అని మీనమేషాలు లెక్కపెట్టకుండా బేషరతుగా వీళ్ల మీద పెట్టిన కేసులన్నీ ఎత్తేయాలి. నాకు నమ్మకం ఉన్నది. కొత్త ముఖ్యమంత్రి గారు యువకులు. జాగ్రత్తగా ఈ ప్రభుత్వాన్ని నడపవలసిన అవసరం ఉన్నదని నేను భావిస్తున్నాను. బహుశా ఆంధ్రప్రదేశ్‌కు ఆఖరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారే అని నేననుకుంటున్నాను. ఎందుకంటే అది రాష్ట్ర ప్రజల మనో వాంఛ. నేను మనవి చేసేదేమంటే వారు (ముఖ్యమంత్రి) తెలంగాణా విద్యార్థిగా ఉన్నారు. తెలంగాణా మీద అన్ని భావాలున్నాయని చెప్పారు.

MR.DEPUTY SPEAKER: What you speak on the Floor of the House is very important. So be careful while speaking.

శ్రీ గుండా మల్లేష్ : కేంద్ర ప్రభుత్వం శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టు రాగానే దాన్ని పార్లమెంటులో పెట్టాలి. ఆలస్యం చేస్తే మరీ ప్రమాదం వస్తుంది. శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టు రాగానే పార్లమెంటులో పెట్టి చర్చ జరిపి మరొకసారి ఉద్రేకాలు రాకుండా చూడాలని నేను కోరుతున్నాను. మొత్తం విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఎత్తేయాలని కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : అధ్యక్షా, హోంమంత్రి గారి స్టేట్‌మెంటు ఏదైతే ఉందో అందులో విద్యార్థుల మీద ఒక్కొక్కరి మీద ఎన్ని కేసులున్నాయి, ఏయే సెక్షన్లలో పెట్టారనే విషయం మీద క్లారిటీ ఇవ్వలేదు. చాలా మంది

విద్యార్థుల మీద 307 మర్డర్ కేసులు పెట్టడం జరిగింది. ఎంత మంది మీద హత్యానేరం క్రింద కేసులు పెట్టారో తెలియచేయవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఏవైతే విత్‌డ్రా చేశారో ఈ కేసులన్నీ కూడా ఆయా న్యాయస్థానాల్లో మొదటి రోజే ట్రయల్స్‌లో కొట్టేసే కేసులే. దీనిలో దయాదాక్షిణ్యం ఏమీ లేదు. ఈ కేసులన్నీటికీ ఇంతకు ముందే బెయిల్ కూడా తీసుకున్నారు. ఇవన్నీ నిలబడే కేసులు కావు. ఏవైతే అక్రమ కేసులున్నాయో వాటి గురించి అడుగుతున్నాం కానీ వాటి గురించి మాట్లాడటం లేదు. 1667 కేసులు పెడితే అందులో విత్‌డ్రా చేసుకున్నవి 565 అంటే 1102 కేసులు ఇంకా పెండింగులో ఉన్నాయి. సీమాంధ్రలో గానీ, తెలంగాణా విద్యార్థులకు సంబంధించి గానీ 8047 మంది విద్యార్థుల మీద కేసులు పెడితే అందులో విత్‌డ్రా చేసుకుంటున్నవి 2436 కేసులు అంటే ఇంకా 5611 మంది విద్యార్థుల మీద ఇంకా కేసులున్నాయి. ఈ సంవత్సరం డిసెంబరు, 8 వ తేదీన ప్రధానమంత్రి గారిని కలిసి ఈ కేసులకు సంబంధించి మెమారాండం సమర్పించాము. మేము ఆయనకు చెప్పాము. 2009, డిసెంబరు 9 వ తేదీన కేంద్ర హోంమంత్రి శ్రీ చిదంబరం గారు కేసులు ఎత్తివేస్తామని ప్రకటించిన తరువాత కూడా ఈ రోజు వరకు కూడా రాష్ట్ర ప్రభుత్వం కేసులు ఎందుకు విత్‌డ్రా చేయలేదని అంటే ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నేను ప్రకటించిన తరువాత ఎందుకు విత్‌డ్రా చేయలేదు నేను కనుక్కుంటానని ఫోన్‌లో మాట్లాడారు. అదే విధంగా చాలా చిన్న విషయం చిన్న, చిన్న కేసులున్నాయని ఇవి సిఆర్‌పిసి 321 ప్రకారం అన్ని కేసులు విత్‌డ్రా చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికుంది. ఇంతకు ముందు ఎప్పుడెప్పుడు ఏయే రకంగా కేసులను విత్‌డ్రా చేసుకున్నారో ఉదాహరణలు కూడా ఇచ్చారు. నేను వాటన్నింటిని రిపీట్ చేయదలచుకోలేదు. కాబట్టి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ కేసులను ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే మీకు తెలుసు, ముఖ్యమంత్రి గారే 144 సెక్షన్‌ను వయొలేట్ చేస్తూ రెడ్ జోన్‌ను వయొలేట్ చేస్తూ ముఖ్యమంత్రి గారే ధర్నాకు పాల్గొన్నటువంటి చరిత్ర హైదరాబాద్‌కు ఉంది. కానీ విద్యార్థుల మీద కేసులుంటాయి. మంత్రులు కూడా పాల్గొంటారు. దిష్టిబొమ్మలు తగలబెడతారు. పోలీస్ కమీషనర్ ఆఫీసు ముందు ధర్నా చేస్తే వాళ్ల మీద కేసులుండవు. ముఖ్యమంత్రి మీద కేసులుండవు. అమాయకులైన విద్యార్థులు వాళ్ల క్యాంపస్‌లో ధర్నా చేస్తే కేసులు పెట్టడం ఎంత వరకు న్యాయమో ఆలోచన చేయాలి. ముఖ్యమంత్రికి ఒక న్యాయము, మంత్రులకు ఒక న్యాయము, అమాయకులైన విద్యార్థులకు ఒక న్యాయమా? నేను కోరేదేమంటే కేసులన్నీ ఉపసంహరించాలి. కేవలం తెలంగాణాలోనే కాదు విజయవాడలో కొన్ని కేసులున్నాయి, అనంతపూర్‌లో కొన్ని, విశాఖపట్నంలో కొన్ని, విజయనగరం జిల్లాలో కొన్ని కేసులున్నాయి. కాబట్టి ఆ కేసులన్నీ వెంటనే ఉపసంహరించుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన వారు విద్యార్థుల పైన పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేయాలని కోరడం జరిగింది. గౌరవ హోంమంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంటులో పాక్షికంగా మాత్రమే కేసులను ఎత్తివేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లుగా ప్రకటించారు. వాస్తవంగా చెప్పాలంటే ఇది సమైక్య ఆంధ్ర, తెలంగాణా ఉద్యమం రావడానికి వాస్తవంగా కారకులెవరు? ఈ ఉద్యమం రావడానికి పాలకులు అవలంభిస్తున్న విధానాలే కారణం. ఈ ఉద్యమం ప్రాంతీయ అసమానతలు పెరగడానికి, ప్రాంతీయ వైషమ్యాలు పెంచి పోషించింది కూడా ఇక్కడ కూర్చున్న ప్రజా ప్రతినిధులే ముఖ్యమైన పార్టీలకు సంబంధించిన వాళ్లనే విషయం అందరకూ తెలుసు. ఈ తాత్కాలికమైన భావోద్వేగాలకు విద్యార్థులు రెచ్చిపోయారు. కానీ రెచ్చగొట్టింది ఎవరు? మంత్రులు రాజీనామా చేశారు, ఎంఎల్‌ఏలు, ఎంపీలు రాజీనామాలు చేశారు. ప్రాంతాల వారీగా వైషమ్యాలు పెంచి పోషించారు. వాస్తవంగా చెప్పాలంటే వీళ్ల మీద కేసులు పెట్టాలి. రాజీనామాలు చేసిన వాళ్ల మీద కేసులు పెట్టాలి. వైషమ్యాలు పెంచిన వాళ్ల మీద కేసులు పెట్టాలి. ఈ రాష్ట్రానికి అన్యాయం చేసిన వాళ్ల మీద కేసులు పెట్టాలి. వాళ్లను వదలి వేసి అమాయకులైన విద్యార్థుల మీద కేసులు పెట్టి

వాళ్ల జీవితాలతో ఆటలాడుకోవడం సరియైనది కాదు. ఇప్పుడు జరిగిన నష్టానికి గానీ జరగబోయే నష్టానికి గానీ వీళ్లు చేస్తున్న నాటకాలు. కాబట్టి రాజ్యాంగానికి కట్టుబడి ఉంటాం, నిష్పక్షపాతంగా పని చేస్తాం, అన్ని ప్రాంతాలను సమానంగా చూస్తామని ప్రమాణాలు చేసి వచ్చిన వాళ్లు దాన్ని మరచిపోయి అవకాశ వాద రాజకీయాలు అవలంభిస్తూ అమాయకమైన విద్యార్థులను రెచ్చగొట్టి, యువకులను రెచ్చగొట్టి చివరకు వీళ్లు (ప్రజా ప్రతినిధులు) అంతా బాగుంటారు, రాజీనామాలు ఉపసంహరించుకుంటారు, కానీ వాళ్లు (విద్యార్థులు) మాత్రం కేసుల పాలై జైళ్లల్లో కూర్చున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీ డిమాండ్ ఏమిటో చెప్పండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : కాబట్టి విద్యార్థులు అమాయకులు. ఈ పాపమంతా ఇక్కడ కూర్చున్న కొంత మంది పెద్దలది. వాళ్ల మీద బలమైన కేసులు పెట్టి చర్యలు తీసుకోండి. అమాయకులైన విద్యార్థుల మీద ఎలాంటి కండిషన్స్ లేకుండా బేషరతుగా అందరి మీద కేసులు ఎత్తివేస్తే వాళ్ల భవిష్యత్తు బాగుంటుంది. మిగతా వాళ్లంతా బుద్ధి తెచ్చుకునే విధంగా ఈ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి, మంచి కొరకు ఆలోచించడం మంచిది.

(ఈ సందర్భంలో ఇండిపెండెంట్ సభ్యులు తమకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

MR.DEPUTY SPEAKER: O.K. I will give opportunity to Independent Members also. Please sit down.

(ఈ సందర్భంలో టి.డి.పి. సభ్యులు శ్రీ ఎ.రేవంత్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)
Please resume your seats.

డా.జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, ముందుగా 2436 మందికి సంబంధించిన 565 కేసులను ఉపసంహరించుకుంటున్నందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని మనసారా అభినందిస్తున్నాను.

ఉ.10.50

దీంట్లో ప్రాంతాలవారీగా, జిల్లాల వారీగా బ్రేకప్ ఇవ్వాల్సిందిగా సభ ముందు మీ ద్వారా కోరుతున్నాను. రెండవది, ఉపసంహరించుకునే కేసుల్లో నాన్ కాంపౌండబుల్ అఫెన్సెస్ ఏమున్నాయి? ఉపసంహరించుకోని కేసుల్లో, ఇంకా నిలిచివున్న కేసుల్లో కాంపౌండబుల్ అఫెన్సెస్ ఏమున్నాయనే వివరాలు సభ ముందు ఉంచాల్సిందిగా కోరుతున్నాను. నాలుగవది, ఈ మిగిలిన కేసుల్లో ఎన్ని కేసులు చార్జ్ చేశారు? ఏళ్ల తరబడి జాప్యం చేసి ముద్దాయిలకు ఇబ్బంది కలిగించడం ధర్మం కాదు. కాబట్టి, ఎన్ని కేసులు చార్జ్ చేశారు? సాక్ష్యాలున్నట్లయితే మిగతా కేసులు ఎప్పటికి చార్జ్ చేస్తారు?. అలాగే సాక్ష్యాలు లేనట్లయితే ఎప్పుడు ఫైనల్ రిపోర్టు ఇస్తారు? ఇంకా అక్రమ కేసులు బనాయించారని సభలో మళ్లీ, మళ్లీ ఒక ఆరోపణ వస్తున్నది. ఏ సందర్భంలోనైనా సరే అక్రమ కేసులు బనాయించడం చట్టబద్ధ పాలనకు చాలా తీవ్రంగా విఘాతం కలిగిస్తుంది. చట్టం మీద విశ్వాసం ఉండాలంటే, ఆ కేసుల్ని పోలీసులు, ప్రభుత్వం నిజాయితీగా పెట్టారని నమ్మకం ఉండాలి. సాక్ష్యాలు లేకుండా కేసులు పెట్టరన్న విశ్వాసం ఉండాలి. సాక్షాలున్నప్పుడు ఎంత పదవి ఉన్నా, ఎంత పలుకుబడి ఉన్నా, ఎంత డబ్బు ఉన్నా, వాళ్లు వదలరని ధైర్యం ఉండాలి. అందుచేత అక్రమ కేసులు

పెట్టినట్లయితే తప్పకుండా ఉపసంహరించుకోవాలి. ఆ కేసులు బనాయించిన వారి మీద తీవ్రమైన చర్యలు తీసుకోవాలి.

చివరిగా అధ్యక్షా, నేను కోరేదేమంటే వచ్చే కొద్ది నెలల్లో, లేదా కొద్ది వారాల్లో, కొద్ది రోజుల్లో ఈ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి గడ్డుగా మారే పరిస్థితులున్నాయి. యువతని ప్రత్యేకంగా కోరుతున్నాను. మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకండి. మీ బ్రతుకుదెరువుకోసం చూసుకోండి. మీ నైపుణ్యాన్ని పెంచుకోండి. మీ ఉపాధి కోసం పోరాడండి. అంతేగాని, కొంత మంది వ్యక్తిగత ప్రయోజనాల కోసం మీ జీవితాలను బలిపెట్టుకోకండి. ముందు చూపుతో, దూరదృష్టితో, వివేకంతో మెలగండి. మీ మనస్సులో ఉన్నటువంటి భావాలను శాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రకటించండి. రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తును కాపాడినట్లయితే, ఈ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగినట్లయితే ఈ లక్షలాది విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుంది. రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తును మన వేళ్లతో మన కళ్లను పొడుచుకున్నట్లు గనుక చేసినట్లయితే మనమంతా గుడ్డివాళ్లమౌతామనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ (రామగుండం): అధ్యక్షా, చరిత్రలోకి వెళితే చాలా ఉద్యమాలు మనం చూశాం. ఈ రోజు స్వాతంత్ర్యం కోసం కూడా ఉద్యమాలు చేశారు. చాలామంది జైళ్లలో మగ్గిపోయారు. వాళ్లందర్నీ ఈ రోజు మనం స్వాతంత్ర్య సమరయోధులు అంటున్నాం. అదే విధంగా తెలంగాణా లిబరేషన్ కోసం ఉద్యమాలు జరిగాయి. వాళ్లను కూడా స్వాతంత్ర్య సమరయోధుల క్రింద మనం గౌరవిస్తున్నాం. ఈ రోజు ఎక్కడైతే అసమానతలు వుంటాయో అక్కడ ఉద్యమాలు వస్తాయి. ఈ ఉద్యమాల్లో పాల్గొన్నవాళ్లపై సరైన కేసులు గాక, తప్పుడు కేసులు బనాయించి వాళ్లను ఇబ్బందిపెట్టడం న్యాయమైంది కాదు. ఈ రోజు మనం ఒక అబ్జెక్షన్ ఏమనుకుంటున్నామంటే ఒకవేళ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటే జ్యుడీషియరీకి వ్యతిరేకమైపోయే అవకాశముందని మిత్రులు చెబుతున్నారు. కానీ, జ్యుడీషియరీలోనే కేసులు విత్‌డ్రా చేయడానికి ప్రభుత్వానికి అధికారముంది. ప్రాసిక్యూషన్‌కు అధికారముంది. ఈ రోజు పెట్టిన కేసులన్నీ గవర్నమెంట్ పెట్టిన కేసులే తప్ప, ప్రైవేటు కేసులు కాదు. అందుకని గవర్నమెంట్ మెషినరీ ఏదైతే ఈ కేసులు డీల్ చేస్తుందో, వాళ్లు దాన్ని విత్‌డ్రా చేసుకోవడానికి ఎప్పటికైనా వాళ్లకు అవకాశముంటుంది. కనుక, ఈ విషయంలో అది తెలంగాణ ప్రాంతం కానివ్వండి, రాయలసీమ ప్రాంతం కానివ్వండి, ఆంధ్రా ప్రాంతం కానివ్వండి ఏవైతే కేసులు విద్యార్థుల మీద పెట్టారో, అవన్నీ కూడా బేషరతుగా విత్‌డ్రా చేసుకోవాలని నేను కోరుతున్నాను. అదేవిధంగా నేను ఒకసారి రామగుండంలో ఒక మీటింగ్‌కు వెళ్లినప్పుడు నా కారును తగులబెట్టారు. కానీ అతను నాకు శత్రువు కాదు. నాతో కలిసి వుండే అతనే. కానీ క్షణికావేశంలో తెలంగాణా సాధించాలనే ఉద్దేశంతో నా కారును తగులబెట్టినా కూడా నాకు బాధ కలగలేదు. ఇటువంటి కేసుల్లో కూడా అటెంప్ట్ టు మర్డర్ కేసులు పెట్టడం, వాళ్లను ఇబ్బందిపెట్టడం న్యాయమైంది కాదు.

ఒక విషయం చాలామంది చెబుతున్నారు. 31 డిసెంబరు తరువాత ఏదో జరుగుతుందని. అధ్యక్షా, డిసెంబరు 31 తరువాత ఏమీ జరగదు. ఎందుకంటే బాబ్రీ మసీదు జడ్జిమెంట్ రోజున ఏమో జరుగుతుందని అనుకున్నాము. ఏం జరిగింది? ఏమీ జరగలేదు. అందుకని 31 డిసెంబరు తరువాత ఏదో జరుగుతుందని, దాన్ని ప్రొటెక్ట్ చేయడానికి ఈ రోజు విద్యార్థులను ఇబ్బంది పెట్టడం సరైంది కాదు. అందుకని నేను గవర్నమెంట్‌ను రిక్వెస్టు చేస్తున్నాను. మీరు ఈ కేసులన్నీ విత్‌డ్రా చేసుకోవాలి. 5611 మందిపైన అంటే 2/3 వ

వంతు కేసులన్నీ అట్లాగే వున్నాయి, కేవలం 1/3 వ వంతు కేసులు మాత్రమే విత్‌డ్రా చేస్తున్నారు. మొత్తం కేసులన్నీ కూడా విత్‌డ్రా చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి (సూర్యాపేట) : అధ్యక్షా, ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హోం మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. మేమనుకున్నాం కేసులన్నీ కూడా అన్ కండిషనల్‌గా ఎత్తివేస్తారని అనుకున్నాం. ఎందుకంటే ఇదివరకెన్నో సందర్భాల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం కేసులు ఎత్తివేసిన సంఘటనలున్నాయి. ఆ రోజు వంగవీటి మోహనరంగా విషయంలోగాని, అదే విధంగా రాజీవ్‌గాంధీ గారు చనిపోయినప్పుడు గాని, ఇందిరాగాంధీ గారు చనిపోయినప్పుడు గాని ఈ రాష్ట్ర ప్రభుత్వం కేసులు ఎత్తివేసిన సంఘటనలు చాలా వున్నాయి. కానీ ఈ రోజు హోం మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన దాన్నిబట్టి చూస్తే, 8,047 మంది మీద 1,667 కేసులు బుక్ అయితే, ఇప్పుడు హోం మంత్రి గారిచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం 525 కేసులు మాత్రమే ఎత్తివేస్తున్నారు. అంటే 1142 కేసులు ఇంకా మిగిలివుంటాయి. అదే విధంగా 8,047 మంది మీద కేసులుపెడితే, 2,436 మంది మీద మాత్రమే కేసులు ఎత్తివేస్తున్నారు. అంటే 5,611 మంది మీద ఇంకా కేసులు వుంటున్నట్లు వారు ఈ రోజు చెప్పడం జరిగింది. ఇది చాలా విచారించదగ్గ విషయం. ఇప్పటికైనా నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని, ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారిని కోరేదేమిటంటే 09, డిసెంబరు, 2009 నాడు కేంద్ర మంత్రి చిదంబరం గారు చేసిన స్టేట్‌మెంట్ ప్రకారం అన్ని కేసులు ఎత్తివేయాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

అక్బరుద్దీన్ ఒవైసీ గారు మాట్లాడుతూ, ఒక్క తెలంగాణా ప్రాంతంలోనే కేసులు ఎత్తివేస్తున్నారు, సీమాంధ్ర ప్రాంతంలో కేసులు ఎత్తివేయడం లేదని చెప్పారు. కానీ హోం మంత్రి గారు మాత్రం క్లియర్‌గా చెప్పారు. తెలంగాణా మరియు సమైక్యాంధ్ర ఉద్యమాల నేపథ్యంలో మొత్తం 8,047 మందిపైన 1,667 కేసులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నమోదుకావడం జరిగిందని చెప్పారు. అంటే ఆ ప్రాంతంలో, ఈ ప్రాంతంలో కూడా కేసులు ఎత్తివేస్తున్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి గారిని అడుగుతున్నాను. సీమాంధ్ర ప్రాంతంలో ఎన్ని కేసులయ్యాయి, తెలంగాణా ప్రాంతంలో ఎన్ని కేసులయ్యాయి అని అడుగుతున్నాను. అక్కడ ఎన్ని కేసులు ఎత్తివేస్తున్నారు, ఇక్కడ ఎన్ని కేసులు ఎత్తివేస్తున్నారన్నది దయచేసి చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

స్పీకర్ సార్, ఒక్క విషయం చూసినట్లైతే ఈ రాష్ట్రంలో ఉద్యమాలు జరిగాయి. తెలంగాణా ప్రాంతంలో తెలంగాణా ఉద్యమం జరిగింది, అక్కడ సీమాంధ్ర ప్రాంతంలో సమైక్యాంధ్ర ఉద్యమం జరిగింది. ఒక్కసారి చూస్తే, ఒక్క విద్యార్థిపైన 23 వ తారీకునాడు 13 కేసులు పెట్టారు. ఒక కేసు కాదు, రెండు కేసులు కాదు సార్. 23 వ తారీకు నాడు ఒక్కటే సమయంలో రెండు, రెండు కేసులు పెట్టడం జరిగింది. ఇవన్నీ అక్రమ కేసులు కాదా అని అడుగుతున్నాను. మేము అడిగే అక్రమ కేసులేవైతే వున్నాయో, మొదట అవన్నీ రద్దు చేయండి. మీరు నివేదిక తెప్పించుకోండి. ఎంక్వైరీ చేయండి. ఎందుకంటే ఒక్కటే ప్లేస్‌లో ఒక విద్యార్థి గనుక ఉద్యమంలో ఏదన్నా కేసులో ఇరుక్కుంటే అదే టైంలో మరో పది కిలోమీటర్ల దూరంలో మళ్లీ కేసులు రిజిస్టర్ చేశారు. అంటే కొంతమంది విద్యార్థులపైన, ఉద్యమకారులపైన కావాలని అక్రమ కేసులు బనాయించిన సంఘటనలు వున్నాయి.

మీరొక్కసారి కేసులు ఏవిధంగా వున్నాయనే వివరాలు చూస్తే, రాజారాం యాదవ్ పైన 101 కేసులు, సుమన్‌పైన 110 కేసులు, జగన్ కుమార్ పైన 75 కేసులు, దిలీప్ పైన 78 కేసులు, రమేష్ ముదిరాజ్‌పైన 75 కేసులు, వెంకట్‌పైన 75, నిఖిల్‌పైన 25 కేసులు, మాధవ్‌పైన 10 కేసులు, ప్రవీణ్‌రెడ్డి పైన 150 కేసులు,

పిడమర్తి రవి పైన 150 కేసులు, అనిల్ కుమార్ పైన 150 కేసులు, బాలరాజు పైన 150 కేసులు, శ్రీనివాస్ పైన 150 కేసులు, రామ్ మాధవ్‌పైన 150 కేసులు, సంతోష్‌పైన 50 కేసులు పెట్టారు. ఈ విధంగా చెప్పుకుంటూపోతే ఈ రోజంతా అసెంబ్లీలో చెప్పలేని పరిస్థితి సార్. ఒక్కసారి మీరు చూసినట్లైతే, ఎవరిమీదైతే కేసులు పెట్టారో, అరెస్ట్ చేశారో, లేదంటే బెయిల్ తీసుకుని బయటకు వచ్చారో వారిని వెంటనే అరెస్ట్ చేయడం జరిగింది సార్. మీకు కొన్ని ఉదాహరణలు మాత్రమే చెబుతున్నాను. సుమన్‌ని 25 నవంబర్, 2010 న అరెస్ట్ చేస్తే, వారు బెయిల్‌పైన బయటకు వస్తే, 30 వ తేదీన బెయిల్ గ్రాంట్ అయ్యింది, 10 వేలు ష్యూరిటీ కట్టి బయటకు వస్తే, 30 వ తేదీన మళ్లీ అరెస్ట్ చేసి 26 కేసులు పెట్టారు.

ఉ.11.00

అదే విధంగా రెండవ తారీకున బెయిల్ మీద వస్తే, ఒక్కొక్క కేసుకు పది వేల రూపాయల చొప్పున షూరిటీ పెట్టించుకున్నారు. అదే విధంగా, మూడవ తారీకునాడు మరలా అరెస్ట్ చేసి 46 కేసులను పెట్టారు. అదే విధంగా, రాజారాం యాదవ్ పైన 19వ తారీకున అరెస్ట్ చేశారు, 22వ తారీఖున బెయిల్ తీసుకుంటే మరలా అదే రోజు 11 కేసులపైన అరెస్ట్ చేశారు. 20వ తారీకు నాడు బెయిల్ గ్రాంటైతే అదే రోజు 15 కేసులు పెట్టారు. 30వ తారీకునాడు బెయిల్ తీసుకొని బయటకు వస్తే 2వ తారీకు నాడు 11 కేసులు పెట్టి మరలా అరెస్ట్ చేశారు. ఇంకా 19 కేసులున్నాయి సార్, ఈ విధంగా చెప్పుకుంటుపోతూ ఈ రాష్ట్రంలో ఏ విధంగా ఉందనేది మీ దృష్టికి తెస్తున్నాను. ఎందుకంటే, ఈ ప్రభుత్వం పైన కేంద్ర ప్రభుత్వం పైన మాకు పూర్తి నమ్మకం ఉంది. 9, డిసెంబర్ 2009 నాడు కేంద్ర హోం మంత్రి చిదంబరం ఏదైతే ప్రకటన చేశారో దానికి అనుగుణంగా వెంటనే కేసులు ఎత్తివేస్తారని అనుకున్నాము. కాని తరువాత ఆ రోజు ఉన్నటువంటి ముఖ్యమంత్రి శ్రీ కె. రోశయ్య గారి దగ్గరకు మేమందరం పోయి తెలంగాణా కాంగ్రెస్ పార్టీ యాక్షన్ కమిటీ తరఫున ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలందరం వెళ్లి కేసులను విత్‌డ్రా చేయమని విజ్ఞప్తి చేశాం. అదేవిధంగా, వెంటనే హోం మినిస్టర్‌గారికి, ఇప్పుడున్నటువంటి మంత్రి శ్రీ కె.జానారెడ్డిగారికి కేసులు ఎత్తివేయమని చెబితే ఇప్పటికి కూడా రాష్ట్ర ప్రభుత్వం నమోదు చేసిన 8047 మంది పైన కేసులు ఉన్నాయో, వాటిల్లో ఇంకా 5611 మంది మీద కేసులున్నాయంటే ఏవిధంగా కేసులు ఎత్తివేసినట్లు? అదే విధంగా 1667 కేసులుంటే, 1142 కేసుల మీద ఇంకా విచారణ చేయలేదు. ముఖ్యమంత్రిగారిని నేను కోరుతున్నదేమంటే, శ్రీ వంగవీటి మోహన్ రంగా గారు చనిపోయినప్పుడు ఏ విధంగానైతే అల్లర్లు జరిగాయో మనకందరికీ తెలుసు. అక్కడ కూడా విధ్వంసాలు, దౌర్జన్యాలు జరిగాయి. అయినాగానీ ఆ కేసులన్నీ ఎత్తివేశారు. రాజీవ్ గాంధీ గారు చనిపోయినప్పుడు, ఇందిరాగాంధీ గారు చనిపోయినప్పుడు కూడా కేసులు ఎత్తివేశారు. అంతేకాకుండా, వ్యక్తిగతంగా ఎన్నో మర్డర్ కేసుల్ని కూడా విత్‌డ్రా చేసిన సంఘటనలు ఉన్నాయి. దయచేసి, మిమ్మల్ని ఆలోచించమని అడుగుతున్నాను. అలాగే ఒక ఒపీనియన్ చెబుతున్నాను సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : దామోదర్ రెడ్డి గారూ... కంక్లూడ్ చేయండి.

శ్రీ ఆర్ దామోదర్ రెడ్డి : ఓకే సార్. ఒపీనియన్ చెబుతున్నాను సార్. సెక్షన్ 321 సీఆర్‌పీసీ..Which deals with "Withdrawal from Prosecution." Sir, it says that "the public prosecutor or public prosecutors, in charge of the case, may with the consent of the court, at any point of time, before the judgement is being pronounced, be able to withdraw from the prosecution of any person or persons."

ఛార్జ్‌షీట్ వేయకముందు పోలీసు వారికి విత్‌డ్రా చేసుకునే అధికారం ఉంది. ఛార్జ్‌షీట్ వేసిన తరువాత కూడా విత్‌డ్రా చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి గారు ఒక్క స్టేట్‌మెంటు ఇస్తూ, కేసులన్నింటినీ విత్‌డ్రా చేయిస్తామని చెబితే చాలా బాగుంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ అవకాశమిచ్చిన మీ అందరికీ కూడా మరోసారి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావుగారు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ డెప్యూటీ స్పీకర్‌గారిని అభ్యర్థించసాగారు)

MR. DEPUTY SPEAKER: I am very clear on this. I want to give an opportunity to one person from each party to speak. I have given Leader of the Opposition, Sri Chandrababu Naidu Garu an opportunity to speak. Let him utilize that opportunity. If he won't speak, let it be there. Minister for Home will continue with her reply.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, గడచిన రెండు రోజుల నుంచి, మొదటి రోజు కూడా నేను సీఎంగారికి విజ్ఞప్తి చేశాను. ఏవైతే కేసులున్నాయో, ఆ కేసులన్నింటినీ విత్‌డ్రా చేసి, ఇమ్మిడియట్‌గా రైతుల సమస్యలను తీసుకోమని రిక్వెస్ట్ చేశాం. ఈ రోజు చూస్తే ఇక్కడ రెండు క్లాసిఫికేషన్స్ పెట్టి, కేసులన్నీ చెప్పారు. మొత్తం 8047 మంది పైన 1667 కేసులు పెట్టారు. కాని 565 కేసులను విత్‌డ్రా చేశారు. 2436 వ్యక్తులపై ఉన్న కేసులను విత్‌డ్రా చేయడం జరిగింది. అంటే ఇంకా 5611 మంది విద్యార్థుల పైన 1102 కేసులున్నాయి. అవి చాలా ఎక్కువ నంబర్. అంతేకాకుండా, మీరు వారిని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలనుకున్నప్పుడు కేసులన్నీ విత్‌డ్రాచేసి, రాబోయే రోజుల్లో మీరు ప్రికాషనరీ మెజర్స్ తీసుకోవడం కరక్టేమోగాని, ఇన్ని కేసులను నమోదించి వారు హార్ట్ బర్నింగ్‌తో ఒక ప్రక్క చదువులు, రేపు పరీక్షలు కూడా దగ్గరకు వస్తున్నాయి, కేసుల మీద కేసులుంటే, ఆ కేసుల కొరకు కోర్టు చుట్టూ తిరుగుతూ చదువు పైన కాన్సన్‌ట్రేట్ చేసే అవకాశం చాలా తక్కువ ఉంటుంది, టెన్షన్ ఉంటుంది, ఇది కారక్ట్ కాదు. నేను గవర్నమెంటును కోరేదేమిటంటే, ఈ రోజున కేసులన్నింటినీ కూడా పూర్తిగా విత్‌డ్రాచేసినట్లయితే సమస్య పరిష్కారమవుతుందని నా అభిప్రాయం. కేసులన్నీ విత్‌డ్రా చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేమాదిరిగా మరోప్రక్క ఆంధ్రప్రదేశ్‌లో నివశించే ప్రతి సిటిజన్ యొక్క ఆస్తులను, ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఈ రోజున భారతదేశంలోని అనేక రాష్ట్రాల నుంచి వచ్చి హైదరాబాదులో నివసిస్తున్న వారున్నారు. భారతదేశంలోని చాలా రాష్ట్రాల నుంచి వచ్చి మన రాష్ట్రంలో హైదరాబాదు, విశాఖపట్నం, తిరుపతి వంటి ప్రాంతాలలో చాలా మంది నివసిస్తున్నారు. అలాంటప్పుడు వారిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆ విధంగా ప్రతి ఒక్కరి ఆస్తులను ప్రాణాలను కాపాడే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉంది.

మరో ప్రక్క యాజిటేషన్ సమయంలో ఉస్మానియా యూనివర్శిటీకి వెళ్లిన కొంత మంది జర్నలిస్టులపైన అక్కడి పోలీసులు కొంత మంది రైడ్ చేయడం, వారి వెహికల్స్‌ను, వారి కెమేరాలను ధ్వంసం చేయడం జరిగింది. ఆరోజు గవర్నమెంటు ఏం చెప్పిందంటే, అవన్నీ కూడా రీయింబర్స్ చేస్తామని, ఆ ఖర్చులన్నీ కూడా

ఇస్తామని చెప్పారు. అది ఇంత వరకు ఇచ్చినట్లు లేదు. ఆ నష్టపరిహారాన్ని కూడా వెంటనే వారికి రీయింబర్స్‌మెంటు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను.

ఉ.11.10

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, దాదాపుగా సంవత్సర కాలంలో రాష్ట్రంలో ఎన్నో సంఘటనలు జరిగాయి. శాంతి భద్రతలను, ప్రజల ఆస్తులను కాపాడే నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రాంతీయ భేదం లేకుండా వ్యవహరించడం జరిగిందనేది ప్రజలందరికీ తెలిసిన విషయమే. ఈ సంవత్సర కాలంలో రాష్ట్రంలో ఒక సున్నితమైన అంశంపైన పోరాటాలు, ఉద్యమాలు జరుగుతున్నాయనేది అందరికీ తెలిసిన విషయమే. ఈ అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనిది కాదు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశమని తెలిసినా కూడా ఇటు తెలంగాణా ప్రాంతానికి చెందిన తెలంగాణ వాదులు కానివ్వండి, విద్యార్థులు కానివ్వండి, యువకులు కానివ్వండి, అదే విధంగా సీమాంధ్రకు సంబంధించిన వారు కానివ్వండి, ఉద్యమాలలో పాల్గొంటూ వారి ఆకాంక్షను ప్రభుత్వానికి తెలియజేసే ప్రయత్నంలో కొన్ని సంఘటనలు జరిగాయి. ముఖ్యంగా క్షణికావేశంలో హింసాత్మక ధోరణులకు పాల్పడటం వంటివి ప్రభుత్వం అర్థం చేసుకున్నది. అదొక భావోద్వేగానికి సంబంధించిన సున్నితమైన అంశమని ప్రభుత్వం కూడా గ్రహించింది. కాబట్టి ఇటు పార్టీలకు సంబంధించిన వారు గానీ, అటు ప్రజా సంఘాలు గానీ, విద్యార్థి సంఘాలు గానీ అందరి విజ్ఞప్తిని కూడా ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకోవాలనే ఆలోచనతోనే ఈ రోజు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

డిసెంబర్ తొమ్మిది వరకు తెలంగాణలో జరిగిన ఉద్యమాన్ని కేంద్ర ప్రభుత్వం గమనించి రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నేతలను సంప్రదించి, రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో డిసెంబర్ తొమ్మిదవ తేదీన కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేయడం జరిగింది. ఎందుకంటే అప్పటికి పది రోజుల నుండి రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలన్నింటిని పరిగణనలోనికి తీసుకొని, రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం తీసుకురావాలని, అన్ని పార్టీల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోవాలని ఆలోచించి, కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ తొమ్మిదవ తేదీన ఒక ప్రకటన చేయడానికి ఆ రోజు ప్రయత్నం చేసింది. డిసెంబర్ తొమ్మిదవ తేదీన తెలంగాణ ప్రక్రియ మొదలవుతుందని కేంద్ర హోం శాఖా మంత్రిగారు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ఆలోచించింది కూడా ఏమిటంటే, ఈ ప్రకటన చేస్తే అన్ని పార్టీల అభిప్రాయం, రాష్ట్రంలో ఉన్న ప్రజల ఆకాంక్షలను అన్ని పార్టీలు గమనించాయి కాబట్టి ఈ ప్రకటన చేసి, తెలంగాణ ప్రక్రియ మొదలు పెడితే రాష్ట్రంలో తప్పనిసరిగా ప్రశాంత వాతావరణం వస్తుందని గమనించి, దానితోపాటు విద్యార్థులపైన పెట్టిన కేసుల ఎత్తివేత ప్రక్రియను కూడా ప్రస్తావించారు. ఎందుకంటే, ఆ రోజు ప్రశాంతమైన వాతావరణం తీసుకురావడం ఒక వంతు భాగమైతే, ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కూడా కేంద్ర హోంశాఖా మంత్రిగారు ఆరోజు కేసుల ఎత్తివేత విషయాన్ని గురించి కూడా ప్రస్తావించారు. డిసెంబర్ తొమ్మిదవ తేదీన తెలంగాణ ప్రక్రియ మొదలవుతుందని కేంద్ర హోం శాఖా మంత్రిగారు ప్రకటించిన ఇరవై నాలుగు గంటలు గడవక ముందే రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలలో సమైక్యాంధ్ర ఉద్యమం మొదలు కావడం, దాదాపుగా ఇరవై అయిదు, ఇరవై ఆరు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా ఇటు తెలంగాణలో కానివ్వండి, రాయలసీమలో కానివ్వండి, ఆంధ్రలో కానివ్వండి ఉద్యమాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాలని ఇరువైపుల ప్రజల ఆకాంక్షలను గమనించిన కేంద్ర ప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ వేసిన తర్వాత కూడా కొన్ని ఉద్యమాలు జరిగాయనేది మనకందరికీ తెలిసిన విషయమే.

చాలావరకు గౌరవ సభ్యులు ఇక్కడ ప్రస్తావించేదేమిటంటే డిసెంబర్ తొమ్మిదవ తేదీన తెలంగాణ గురించి చిదంబరం గారు ప్రకటించారు కదా, దానితోపాటే విద్యార్థులపైన పెట్టిన కేసులన్నింటిని కూడా ఎత్తివేస్తామన్నారు, మీరు మీ కేంద్ర మంత్రిగారి మాట కూడా గౌరవించడం లేదని గౌరవ సభ్యులు చాలా సార్లు చాలా వేదికల మీద, అసెంబ్లీలో కూడా ప్రస్తావించడం జరిగింది. ఒక్క విషయం మనం గమనిస్తే, ఇప్పటి వరకు దాదాపుగా 1600 కేసులు ఉన్నాయని ఈ రోజు సభ ముందు ఉంచడం జరిగింది. కానీ, చిదంబరం గారు ప్రకటన చేసిన రోజుకే తీసుకుంటే 400 పైచిలుకు కేసులు మాత్రమే ఉండటం జరిగింది. కాబట్టి దీన్ని గురించి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించింది. అంటే డిసెంబర్ కంటే ముందు పది రోజులలో జరిగిన సంఘటనలు కానివ్వండి, డిసెంబర్ తొమ్మిదవ తేదీన చిదంబరం గారు ప్రకటన చేసిన తర్వాత జరిగిన సంఘటనలు కానివ్వండి, శ్రీకృష్ణ కమిటీ వేసిన తర్వాత సంఘటనలు, శ్రీకృష్ణ కమిటీ వేయకముందు జరిగిన సంఘటనలు వంటి వాటినన్నింటినీ పరిగణనలోనికి తీసుకోవాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేసింది. ఆ దిశలోనే కొంత జాప్యం జరిగింది. కేసుల ఎత్తివేత విషయంలో కూడా విద్యార్థి సంఘాలు కానీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కానీ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన గౌరవ ఎంపీలు గానీ, ఎమ్మెల్యేలు గానీ తెలంగాణకు సంబంధించిన ఎంపీలు గానీ, గతంలో రోశయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారి దగ్గరకు వచ్చి రిక్వెస్ట్ చేసిందేమిటంటే ఏదో ఒక కటాఫ్ డేట్ పెట్టుకుని వాటన్నింటిని పరిశీలించి అన్ని ప్రాంతాలకు సంబంధించి విద్యార్థులకు సంబంధించిన కేసులు గానీ, యువకులకు సంబంధించిన కేసులు గానీ పరిశీలించమని ఆరోజు తెలంగాణకు సంబంధించిన కాంగ్రెస్ ఎంపీలు గానీ ఎమ్మెల్యేలు గానీ గౌరవ ముఖ్యమంత్రి రోశయ్యగారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి రోశయ్యగారు కూడా ఆ రోజు పోలీసు శాఖను ఆదేశించిందేమంటే కేసుల విషయాన్ని ఎగ్జామిన్ చేయండి, ఏదో ఒక కటాఫ్ డేట్ పెట్టుకుని వాటిని పరిశీలించి, న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా పరిశీలించమని చెబుతూ, ఏదో మామూలుగా ఇచ్చేస్తే ప్రభుత్వ పరంగా ఇచ్చామని పేరే గాని మళ్లీ న్యాయపరంగా చిక్కులు వచ్చే అవకాశముంటుంది. కాబట్టి ఆ కోణంలో కూడా పరిశీలించమని ఆరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొని పోలీసు శాఖ ప్రక్రియ మొదలు పెట్టి, కటాఫ్ డేట్ ఎప్పటివరకు తీసుకోవాలనేది కూడా పరిశీలించడం జరిగింది. డిసెంబర్ తొమ్మిదవ తేదీ వరకు జరిగిన పరిణామాలను తీసుకుంటే చాలా తక్కువ కేసులు పరిగణనలోనికి వచ్చే అవకాశమున్నది. ఒక ప్రాంతానికి చెందిన విద్యార్థులకు మాత్రమే అందులో వెసులుబాటు కలిగే అవకాశమున్నది కాబట్టి, తర్వాత జరిగిన సంఘటనలన్నింటిని దృష్టిలో పెట్టుకొని, ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలలో ఉండే అందరు విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఎత్తివేస్తే బాగుంటుందనే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం చేయడం జరిగింది. కాబట్టి డిసెంబర్ తొమ్మిదవ తేదీకి ముందున్న కొన్ని కేసులు, డిసెంబర్ తొమ్మిది తర్వాత కొన్ని కేసులు, శ్రీకృష్ణ కమిటీ వేయకముందు కొంత సమయంలో కొన్ని కేసులు, శ్రీకృష్ణ కమిటీ వేసిన తర్వాత కొన్ని కేసులు, మొత్తం సెప్టెంబర్ నెల వరకు ఉన్న కేసులన్నింటిని కూడా పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది.

ఆ దిశగా చేసిన ప్రయత్నంలో భాగంగానే సెప్టెంబర్ వరకు 1600 పైచిలుకు కేసులను తీసుకోవడం, ఆ తీసుకున్న కేసులను, కేసులు ఎత్తివేస్తామని అనౌన్స్ చేసిన రోజే పోలీసు శాఖకు ఆదేశం ఇవ్వడం జరిగింది. వీలైనంత వరకు ఎస్పీల లెవల్‌లో జిల్లాల వారీగా ఎక్కడెక్కడ క్లోజ్ చేయడానికి అవకాశమున్నదో అక్కడ కేసులను క్లోజ్ చేయమని చెప్పడం జరిగింది. ఆ విధంగా దాదాపు 411 మంది మీద ఉన్న 182 కేసులు ఇప్పటివరకు క్లోజ్ చేయడం జరిగింది. మిగతా కేసులు కూడా ఇంతకుముందు గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ గారు మెన్షన్ చేసినట్లుగా న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో కేస్ బై కేస్ స్టడీ చేయడం జరిగింది. ఒక

ప్రక్క కేసుకు సంబంధించిన లీగల్ ఒపీనియన్ తీసుకొని, న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా ఉండేటట్లు చేయాలనే ప్రయత్నంలో భాగంగానే ఈరోజు మిగతా కేసులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా 300 పైచిలుకు కేసులను ఎత్తివేయాలనే నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి గారు ప్రమాణ స్వీకారం చేసిన మొట్ట మొదటిరోజునే మమ్మల్ని పిలిపించి, ఇప్పటివరకు ఇంకా ఎన్ని కేసులు క్లోజ్ చేయాల్సి ఉన్నాయి, ఏ ప్రాంతంలో ఏ విధంగా ఉన్నది, దాన్ని స్పీడప్ చేసి అసెంబ్లీ సమావేశాల వరకు ఉన్న కేసులన్నింటినీ లిఫ్ట్ చేయాలనే ఆదేశాలను పోలీసు శాఖకు స్పష్టంగా ఇవ్వడం జరిగింది. ఇంతకు ముందు చెబుతున్నట్లు ఈ కేసులన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటుకంటే ముందు దాదాపుగా 1271 కేసులు నమోదు కాబడ్డాయి. శ్రీకృష్ణ కమిటీ వేసిన తర్వాత 1753 మంది పైన 396 కేసులు నమోదయ్యాయి. మొత్తం కలిపి 1667 కేసులు రిజిష్టర్ కావడం జరిగింది. వాటన్నింటినీ పరిశీలించి దాదాపుగా రెండు పీరియడ్‌లకు సంబంధించి 182 కేసులను ఎస్పీల లెవల్‌లో క్లోజ్ చేయడం జరిగింది. దాంతోపాటు ప్రభుత్వ పరంగా కేస్ బై కేస్ స్టడీ చేసి 2025 మంది పైన నమోదైన 383 కేసులను కోర్టుల ద్వారా క్లోజ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. దీంట్లో తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన కేసులు గానీ అదే విధంగా రాయలసీమకు సంబంధించిన కేసులు గానీ ఎన్ని ఉన్నాయని ఇంతకు ముందు గౌరవ సభ్యులు అడిగారు. దీంట్లో తెలంగాణకు సంబంధించి 440 కేసులు క్లోజ్ చేయడం వల్ల, దాదాపుగా 1,100 మందికి వెసులుబాటు కలిగింది. ఆంధ్ర ప్రాంతంలో 58 కేసులలో, 207 మందికి వెసులుబాటు కలిగింది. రాయలసీమలో 67 కేసులలో, 218 మందికి వెసులుబాటు కలిగిందని మీద్వారా గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

ఇక మిగతా కేసులకు సంబంధించి కొన్ని న్యాయపరమైన ఇబ్బందులు రావడానికి అవకాశమున్నది కాబట్టి, వాటిని ఎగ్జామిన్ చేయడం జరుగుతుంది. ఇంకా పరిశీలించి తొలగించడానికి అవకాశమున్న కేసులు కొన్ని ప్రాసెస్‌లో ఉన్నాయి. ఇంతకుముందు చెప్పినట్లే కటాఫ్ డేట్ ఎప్పటివరకు తీసుకోవాలి, ఏ ప్రాంతంలో ఉన్న వారికి కూడా ఇబ్బంది కలుగకూడదనే ఉద్దేశ్యంతో జాగ్రత్తలు తీసుకొని పరిశీలన చేస్తున్న కేసులు ఒక భాగమైతే, ఇంతకుముందు చెబుతున్నట్లుగా ప్రైవేట్, పబ్లిక్ ప్రాపర్టీ డ్యామేజ్ జరిగిన కేసులు కొన్ని ఉన్నాయి. అదే విధంగా, ఆర్టీసీ బస్సులు తగుల బెట్టడం గాని, ప్రభుత్వ ఆస్తులను తగుల బెట్టడంగాని, తర్వాత గవర్నమెంట్ అఫీషియల్స్‌కు ఇబ్బందులు కలిగించిన వాటికి సంబంధించినవి మరి కొన్ని కేసులు, ఇతర పార్టీల ఆఫీసుల మీద యటాక్ చేసిన కేసుల వంటివన్నీ కూడా పరిశీలనలో ఉన్నాయి. ప్రభుత్వం వాటన్నింటిని తప్పనిసరిగా పరిశీలిస్తుందని గౌరవ సభకు తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఏ కేసైనా కేస్ బై కేస్ స్టడీ చేయాలి కాబట్టి మిగతా కేసులు కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి, కేస్ బై కేస్ స్టడీ చేసి వీలైనంత వరకు వెసులుబాటు కల్పించడానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మరొక్కసారి మీ ద్వారా గౌరవ సభకు తెలియజేస్తూ, రాజకీయ పార్టీలకు సంబంధించిన వారందరం కూడా సంయమనం పాటించి విద్యార్థుల కోసం ప్రభుత్వం ఏదైతే వెసులుబాటు కల్పిస్తుందో దానిని దృష్టిలో పెట్టుకొని, వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫ్యూచర్‌లో కూడా ప్రభుత్వానికి సహకరించమని మరొక్కసారి మీద్వారా సభకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, నేను ముఖ్యమంత్రినైన తరువాత మొట్టమొదట ఈ కేసుల విషయంలో సమీక్ష చేయడం జరిగింది. దీనిలో ఒక ప్రధానమైన అంశాన్ని మీరందరు గుర్తించాలి. ఏదైతే సున్నితమైన సమస్య ఉందో, సమైక్యాంధ్రా, తెలంగాణా రాష్ట్ర సమస్య, అది పూర్తిగా పరిష్కారం కాలేదు. ఎక్కడైనాగాని, సమస్య పూర్తిగా పరిష్కారం కాకుండా కేసులు ఎత్తివేసిన దాఖలాలు లేవు. ఈ సంవత్సరం

డిసెంబర్ 31న శ్రీకృష్ణ కమిటీ ద్వారా రిపోర్టు వచ్చే పరిస్థితులున్నాయి. అప్పుడు ఏ పరిస్థితి వస్తుందో తెలియదు. వీటినన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, ఏదైతే విద్యార్థుల గురించి అన్ని పార్టీల వారు కేసులెత్తేయమని రిక్వెస్ట్ చేస్తున్నారో, ఇది విద్యార్థుల వరకే కాదు, రెండు ప్రాంతాల నుంచి అందరినీ కలుపుకొని ఈ కేసులను ఎత్తేయడం జరిగింది. దీనిలో విద్యార్థుల యొక్క భవిష్యత్తును, వారి తల్లిదండ్రుల యొక్క ఆవేదనను దృష్టిలో పెట్టుకొని, ఎవరైతే సీరియస్ అఫెన్సెస్‌లో లేరో, వీరందరినీ పరిగణనలోనికి తీసుకొని చేయడం జరుగుతుంది.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డి (పరిగి) ః సీరియస్ అఫెన్స్ అంటే చెప్పాలి కదా సార్.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి ః అదేవిధంగా, పటిష్టమైన శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత కూడా ఈ ప్రభుత్వం పైన ఉంది, కాపాడుతుందని ఈ సభకు స్పష్టంగా హామి ఇస్తుంది. ఇది ఒక ప్రక్క విద్యార్థుల జీవితాల గురించి వారి భవిష్యత్తు గురించి ఆలోచన చేయాలి, మరో ప్రక్క శాంతిభద్రల సమస్య గురించి ఆలోచన చేయాలి. రెండింటినీ బేరీజు వేసుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఉంది.

ఇప్పుడు పరిశీలనలోకి వచ్చిన వాటిలో 565 కేసులను ఇప్పటికే తెలియజేయడం జరిగింది, అలాగే 2436 మంది పైన ఉన్న కేసులను పూర్తిగా తీసేయడం జరిగింది. ఈ విషయంలో అక్బరుద్దీన్ ఓవైసీగారు ఒక మాట అన్నారు. లీగల్ ఇష్యూస్‌ని కూడా తీసుకోండని అన్నారు. కేస్ బై కేస్ కూడా మా వాళ్లు ఎగ్జామిన్ చేసి, అక్కడ ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కి ప్రభుత్వం నుంచి రిక్విజిషన్ చేసి, అయన మరలా కోర్టులో ఫైల్ చేసి తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది.

ఉ.11.20

ఇవన్నీ క్షుణ్ణంగా పరిశీలన చేసిన తరువాతే ఈ విత్‌డ్రాయల్స్ జరుగుతున్నాయి. మేము విత్‌డ్రా చేసే కేసుల విషయంలో కోర్టు నుండి ఎటువంటి ఇబ్బంది రాకుండా ఉండే విధంగా ప్రయత్నం చేయాలని చెప్పడం జరిగింది. ఎక్కువ తీవ్రత ఉన్న కేసులను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ విషయాన్ని సభ్యులు దయచేసి గమనించాలి. తగిన సమయంలో వాటిపై నిర్ణయం తీసుకోడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇంకా వాటి విషయంలో లోతుగా పరిశీలన చేసి, ప్రతి కేసుని ఇండివిడ్యువల్‌గా పరిశీలన చేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉంది. అలాగే ప్రభుత్వం చేస్తున్నది. విద్యార్థులను కోరేదేమంటే, భవిష్యత్తులో హింసాకాండకు పాల్పడకుండా, కేసులను మేము ఉపసంహరించుకొనే పరిస్థితిరాకుండా, మీరు వెసలుబాటు మాకు కలిగించాలని మేము కోరుకొంటున్నాం. తీవ్రంగా ఉన్న కేసుల విషయమై ఏమి చేయాలన్న విషయాన్ని మేము పరిశీలన చేస్తున్నాం. శాంతి భద్రతలను ఖచ్చితంగా కాపాడాలని మేము కోరుతున్నాం. విద్యార్థులు మరియు ఇతరుల భవిష్యత్తుకి సంబంధించి కూడా ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇతర కేసుల విషయంలో కూడా మేము స్పష్టం చేయడం లేదని చెప్పడం లేదు. వాటిని కూడా మేము పరిశీలన చేస్తున్నాం. వాటి విషయంలో సరైన సమయంలో సరైన నిర్ణయాన్ని ఈ ప్రభుత్వం తీసుకొంటుందని, మీద్వారా విద్యార్థులకీ, వారి తల్లిదండ్రులకు, ఈ రాష్ట్ర ప్రజానీకానికి నేను స్పష్టమైన హామీ ఇవ్వదలచుకొన్నాను. కానీ, శాంతి భద్రతలను కాపాడాల్సిన గురుతర బాధ్యత మాపై ఉంది. దాన్ని వదిలేసి పూర్తిగా చేయడానికి లేదు. రాబోయే రోజుల్లో డిసెంబర్ 31, తరువాత, 'శ్రీకృష్ణ కమిటీ' రిపోర్టు వచ్చిన తరువాత, ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి, శాంతి భద్రతలకు ఇబ్బంది కలుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. కాబట్టి, ఇప్పటి వరకు చేసేది చేశాం, మిగతాది పరిశీలన చేస్తున్నాం.

శ్రీ టి. హరీష్‌రావు (మైక్ లేకుండా ) : మీరు హైదరాబాద్ వారని చెప్పుకొంటారుగా..

శ్రీ ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డి : చెప్పుకోడానికే కాదు, నేను హైదరాబాదీనే. నీ సర్టిఫికెట్ నాకు అక్కర లేదు. I am born in Hyderabad. I have studied in Hyderabad. I am proud to be the Hyderabadee.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు (మైక్ లేకుండా) : అందుకే, మొన్న మీరు మాట్లాడుతూ, మా ప్రాంతంలో భూమి ఐదు లక్షలు, మీ ప్రాంత్రంలో కోటి రూపాయలు అని అన్నారు.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా,

MR.DY.SPEAKER: Do you want to register a protest – Dayakara Rao garu? రాష్ట్ర రైతాంగం తీవ్రమైన ఇబ్బందుల్లో ఉంది. వారి సమస్యలపై చర్చించాల్సిన అవసరం మనకు ఉంది.

(అంతరాయం)

మీరంతా కోరడం వల్లే, ఈ స్టేట్‌మెంట్ అంశాన్ని ప్రభుత్వం తీసుకొంది.

MR.DY.SPEAKER: Clarification Round is already over. Only for protest, I will give you opportunity.

శ్రీ ఇ. దయాకరరావు(పాలకుర్తి): అధ్యక్షా, కొన్ని కేసుల విషయమై ఆలోచిస్తున్నానని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. 'కేసులన్నీ ఎత్తి వేస్తున్నాం' అని ఆ రోజు చిదంబరం గారు చాలా స్పష్టంగా ప్రకటన చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ' నేను హైదరాబాద్ వాసిని, నిజాం కాలేజీ విద్యార్థిని' అని చాలా గొప్పగా చెప్పారు. సంతోషం. ఈ ప్రాంతంపై ఏ కొద్దిగా ప్రేమ ఉన్నా.... ఈ ప్రాంతం వారిపైనా, ఆ ప్రాంతం వారిపైనా కేసులు ఉన్నాయి. నిజాం కాలేజీ మరియు యూనివర్శిటీ విద్యార్థుల పైనే కేసులు ఎక్కువగా ఉన్నాయి. ఈ కేసులన్నింటినీ ఎత్తివేసే ఏర్పాటు చేయండి. చిదంబరం గారు ఇచ్చిన మాటను నిలబెట్టే విధంగా మీరు చేయండి. జానారెడ్డి గారు హామీ ఇచ్చారు. వారు మంత్రి అయ్యారు. మా సారయ్య గారు హామీ ఇచ్చారు, వారు మంత్రి అయ్యారు. శ్రీధర్‌బాబుగారు హామీ ఇచ్చి వారు ప్రమోషన్ దొబ్బారు. తెలంగాణా పేరు మీద మీరు మంత్రి పదవులు దొబ్బి....

MR.DY.SPEAKER : It is very unfortunate. You have used the said word. గౌరవ సభ్యులను, మీరు గౌరవించి మాట్లాడండి కానీ, కించపరిచే విధంగా మీరు మాట్లాడం సబబు కాదు. దయచేసి it applies to all. It applies to all.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, దయచేసి వినండి. కేసులన్నింటిని ఎత్తివేసే ఏర్పాటు చేయండి. దయచేసి వీలు కాదనే మాట అనకండి. గతంలో, రాజీవ్ గాంధీ గారు చనిపోయినప్పుడు నా ఇంటిని కాల్చేశారు. నిందుతుల మీద పెట్టిన కేసులు ఎత్తేశారు. మా దగ్గరే ఒక గ్రామంలో ఒక అమ్మాయిని కాంగ్రెస్ కార్యకర్త నానా విధాలుగా హింసిస్తే, ఆ కేసుని కూడా ఎత్తేశారు. ఆ వివరాల్లోకి నేను వెళ్లడం లేదు. మా ఎన్.టి.రామారావు గారి ప్రాపర్టీ మొత్తాన్ని కాల్చేశారు. తెలుగుదేశం కార్యకర్తలను చంపే ప్రయత్నం చేశారు. శ్రీనివాస్‌రావు అనే కార్యకర్తను చంపేశారు. ఆ కేసునీ ఎత్తేశారు. కాంగ్రెస్‌పార్టీ ఎమ్.ఎల్.ఏ.పై రౌడీషీట్స్ ఉంటే వాటినీ ఎత్తేశారు. మీరు కేసులను ఎత్తేసి...

(అంతరాయం)

మా వరంగల్ జిల్లాలో ఎమ్.ఎల్.ఏ., ఎమ్.ఎల్.సి., పోలీస్ స్టేషన్ పేల్చివేత విషయంలో పాత్ర వహిస్తే, ఆ కేసులు ఎత్తేశారు. నక్సలైట్స్‌కి తుపాకులు సప్లై చేసిన కేసులూ ఎత్తేశారు, మర్డర్ కేసులూ ఎత్తేశారు.....

(అంతరాయం)

విద్యార్థులపై కేసుల విషయంలో మీరు మాట ఇచ్చారు. ఆలోచించండి. మీరు 'జిద్'కి పోకండి. పట్టుదలకు పోకండి. ముఖ్యమంత్రి గారూ, మీరు మొత్తం కేసులను ఎత్తేయండి. అందరం సంతోషిస్తాం.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, హోం మంత్రిగారు, ముఖ్యమంత్రి గారు బేషరతుగా అన్ని కేసులను ఎత్తేస్తారని మేం ఆశించాం. గౌరవ హోం శాఖ మంత్రి గారు మాట్లాడుతూ 'డిసెంబరు 9వ తేదీన తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ప్రకియ మొదలౌతుందని ప్రకటించారు, దాని కంటే ముందు కేసులు చాలా తక్కువ' అనే ఒక గొప్ప మాట అన్నారు. ఆనాటి నుండి మొదలు పెట్టి 'శ్రీ కృష్ణ కమిటీ' వేసే వరకే కేసులు ఉన్నాయి. అంటే దాని అర్థం ఏమిటి? కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను విరమించుకొన్నది, కాబట్టే, భావోద్వేగంతోనే ఇవన్నీ జరిగాయని వారు ఒప్పుకొన్నారు.

రెండవ గొప్ప మాట ఏమన్నారంటే, 'వీటన్నిటికీ కూడా నేపథ్యం ఉంది, వారి భావోద్వేగం, వారి బాధ, వారి ఆవేదనకు ప్రతిరూపంగానే ఇవన్నీ జరిగాయి' అని చెప్పారు. తెలంగాణా ఉద్యమం గురించి ఎస్.పి., ఐ.జి. డి.ఐ.జీ వంటి వారు ఒక మాట చెప్పారు. ' మీరు చేసినటువంటి ఆర్నెల్ల ఉద్యమం శాంతియుతంగా జరపడమే మీ యొక్క గెలుపు' అని వారు చెప్పారు. ఇంత అన్యాయం జరిగినప్పటికీ, ఇంతమంది బిడ్డలు పెట్రోలు పోసుకొని తగలబడ్డా ఇంత ఓపికతో, రెస్ట్రేయిన్ పాటించి, ఎంతో శాంతియుతంగా ఉద్యమం నడిపిన చరిత్ర ప్రపంచంలో ఎక్కడా లేదు. ఆవేశం వస్తే, 'కడుపు మండితే కాలిపోయామే తప్ప కాలబెట్టే ప్రయత్నం చేయలేదు'. ఈ రోజు సెక్షన్ 307క్రింద, పి.డి.పి.పి. యాక్ట్ క్రింద కేసులు పెట్టారు. వీరేమైనా దేశ ద్రోహానికి పాల్పడ్డారా అని అడుగుతున్నాను. 307 సెక్షన్ క్రింద కేసులు పెట్టారంటే, వారి వద్ద ఆయుధాలు ఉన్నాయా? ప్రిపరేషన్ ఉందా? లేక ఇంటెన్షన్ ఉందా? తెలియజేయాలని అడుగుతున్నాను. ఇటువంటివేమీ లేకుండా పోలీసు అధికారులు కేసులు ఎందుకు పెట్టారో తెలియజేయాలని కోరుతున్నాను. 'వేణుగోపాల్ రెడ్డి' డెడ్‌బాడీ ఊరేగింపు సందర్భంగా మేము అడిగాము, 'ఇది మా సెంటిమెంట్, మేము అమర వీరుల స్థూపం దగ్గరకు శవాన్ని తీసుకు వెళతామంటే, పోలీసులు వేశారో, ఎవరు వేశారో మాకు తెలియదు కానీ మా వ్యాన్‌ని కర్రలతో

మా కళ్ల ముందే కొట్టి హింసని ప్రేరేపించారు. మా ప్రాంతంలో ఎన్ని కోట్ల రూపాయల ఆస్తులు ధ్వంసం అయ్యాయో తెలియజేయాలని నేను ముఖ్యమంత్రి గార్ని అడుగుతున్నాను. మేము దాడి చేస్తే ఎంత మంది చనిపోయారు? ఎంత ఆస్తి ధ్వంసమైందో చెప్పాలని కోరుతున్నాను. డిసెంబరు 31 లోపు ఇటువంటి హెరాస్‌మెంట్ చేస్తే, ఇబ్బంది పెడితే ఉద్యమం ఆగుతుందని మీరు భావిస్తే అది కల మాత్రమే అని నేను తెలియజేస్తున్నాను.

ఉ.11.30

చావుకీ, పెళ్లికీ ఒకే డప్పు కొట్టరు. దానికి వేరే కొడతారు. దీనికి వేరే కొడతారు. నేను ప్రభుత్వాన్ని అడిగేదేమంటే మీరు అనేక ఉద్యమాలు అణచివేయవచ్చు. అనేక ఉద్యమకారుల్ని జైళ్లలో మగ్గేటట్లు చేయవచ్చు. కాని ఈ ఉద్యమం ఎంత అణచివేస్తే అంత లేచే ఆస్కారముంది. మీకు అవన్నీ తెలుసు. అందుకే భేషజాలకు పోనవసరం లేదని కోరుతున్నాను. నేను రెండు విషయాలు సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. పోలీసు అధికారి రతన్ గారు ఇక్కడే ఉన్నారు. వారు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్‌గా ఉన్నారు. వారిని నేను అడిగేదేమంటే అయ్యా రతన్ గారూ, ఈ 53 సంవత్సరాల కాలంలో మోటార్ వెహికల్ డ్రైవర్ పోస్టుల్లో కాని, ఫింగర్ ప్రింట్స్ ఎక్స్‌పర్ట్స్ పోస్టుల్లో కాని, ఇతర పోలీసు అధికారుల పోస్టుల్లో కాని మా ఫిఫ్త్ జోన్‌లో ఇతర ప్రాంతాల వారిని నియమించడం వల్ల మా ఫిఫ్త్ జోన్ వాళ్లు ఇంకా సిఐలుగానే పని చేస్తుంటే ఇతర ప్రాంతాల వాళ్లు డిఎస్‌పిలుగా ప్రమోషన్ పొంది మా ఫిఫ్త్ జోన్ వాళ్లు తమ జూనియర్‌ల క్రింద సిఐలుగా పని చేయడానికి సిగ్గనిపిస్తోందని బాధ పడే పరిస్థితి ఉన్నది.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః రాజేందర్ గారూ, యు ఆర్ డీవియేటింగ్ ఫ్రమ్ ది సబ్జెక్ట్.

శ్రీ ఈటెల రాజేందర్ః అధ్యక్షా, ఆ అంశానికి నేపథ్యముంది. మేం చెప్పేది ఒక్కటే. తొమ్మిది సంవత్సరాల తెలంగాణా ఉద్యమ కాలంలో ఏ ఒక్కరినీ కించపరచిన సందర్భం లేదు. ఏ ఒక్కరి ఇంటిపై రాళ్లేసిన సంప్రదాయం లేదు. మా తెలంగాణా ఉద్యమం చాలా పీస్‌ఫుల్‌గా, న్యాయబద్ధంగా మా హక్కుల కోసమే జరిగింది. మీది మాకు కావాలని జరిపిన ఉద్యమం కాదు. మాది మాకు కావాలని జరిపిన ఉద్యమం. మేం ముఖ్యమంత్రి గారిని కోరేది ఒక్కటే. హింసకు మా వాళ్లు పాల్పడలేదు. కాబట్టి 307 సెక్షన్ క్రింద కేసులు పెట్టనక్కర లేదు. గతంలో వందల సంఖ్యలో సెక్షన్ 307 క్రింద కేసులు ఎత్తేశారు. వందల సంఖ్యలో పిడిపిపి కేసులు ఎత్తేశారు. విద్యార్థుల తల్లి దండ్రులు ఉదారవైఖరి అవలంబించమని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఎందుకంటే వాళ్ల పిల్లలకు ఉద్యోగాలు దొరకవు. బయటి దేశాలకెళ్లలేరు. అందువల్ల నేను ఒకటే కోరుతున్నాను. దయచేసి విద్యార్థుల మీద పెట్టిన మొత్తం కేసులన్నిటినీ బేషరతుగా ఎత్తివేస్తామంటూ ఒక ప్రకటన చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారిని, ఈ ప్రభుత్వాన్నీ కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Deputy Speaker Sir, after the Statement was given, the Hon'ble Home Minister spoke and the Hon'ble Chief Minister also spoke. Emotionally charged students of all the three Regions had agitated. There are two sets of people – one are Agitators and another are peace loving people. The Hon'ble Chief Minister also spoke about. The Hon'ble Home Minister also spoke about the agitating Group. But what about peace-loving people of the State?

I would like to know from the Government whether the cases have been withdrawn from 2009 to September, 2010? After 31st, I would like to know – what happens if stone-pelting is resorted to, if again buses are burnt and rasta roko is

organized and if resorted to violence? Again after one year or two years, will the Government withdraw those cases also? This is the question which is being entertained by the peace-loving people of the State Why should the Government not give a strong message? Enough is enough. We have to be the law-abiding citizens. We have to abide by the law of this land – of the State and peace should prevail.

If we want to have an Agitation, we should have an Agitation on the lines on which Mahatma Gandhi had got the Freedom for this Country ie., through non-violence. But no such Message has yet been given. At the same time I once again want to caution the Government. Today, I would like to tell the people of Telangana that since the freedom of India till today, innumerable cases have been booked against us and are being booked even today. Right now, I am facing 21 cases against me. Today you might be happy that Government has come forward for withdrawal of cases. I don't think this would benefit any of the students of Telangana as nearly a hundred cases are booked on each student. Simple cases are only being withdrawn. Serious offences are more and simple cases are very less. Simple offences are getting withdrawn, but will that Boy get relief? Right now, nine students of Telangana agitation are in Jail – in Cherlapally. Will anyone of them be released? Will any one be released? If not, then all the Champions of Telangana are answerable to the people of Telangana? Because they are also doing injustice to them. They are also deceiving the people as they only stand up in the House and speak, and in fact they are not sympathetic towards the people.

At the same time, I want to take this opportunity and appeal to all the students of all the Regions of the State. For God's sake – for Heaven's sake – don't get used – don't get used in the name of Region. Don't get used by the people who are using students and don't spoil their life. I request all the students not to resort to violence. Let the peace be there. Let us come together and bring good name for all the Regions of the State.

Lastly, the Hon'ble Chief Minister has not mentioned about withdrawal of cases booked against Muslims in the recent communal riots in Hyderabad. I demand that justice should also be done to the Muslims. If justice is not done to us, what will be our fate? All the Rowdy Sheets and History Sheets opened on Muslims should be withdrawn. All the cases booked against Muslims in the Districts following the Mecca Masjid Blast should also be reviewed. If Rowdy Sheets and History Sheets are not closed against us, injustice will be done to us. We want peace in the City. I hope the Government will give a strong Message for the people of the State.

శ్రీ కె.కన్న బాబు(కాకినాడ రూరల్)ః అధ్యక్షా, ఇందాక ముఖ్యమంత్రి గారు చెప్పిన దానిలో చాలా కీలకమైన అంశముంది.....

(ఈ సమయంలో గౌ. సభ్యులు శ్రీ ఆర్.దామోదర్ రెడ్డి తనకు మాట్లాడడానికి అవకాశమివ్వవలసిందిగా కోరుతూ పదేపదే సభకు అంతరాయం కలిగించసాగారు)

SRI AKBARUDDIN OWAISI (Addressing Sri R.Damodar Reddy): Not even a single Telangana student will be released from jails. Please get them released. They will not be released only by withdrawing these cases. Please be seated. You are still in Hyderabad.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః దామోదర్ రెడ్డి గారూ, దయచేసి వినండి. I am assuring you. I will examine the record. If any objectionable thing is found, it will certainly be deleted.

శ్రీ కె.కన్న బాబుః అధ్యక్షా, ఇందాక ముఖ్యమంత్రి గారు మాట్లాడిన దానిలో చాలా కీలకమైన అంశం ఒకటి ఉంది. వారు మాట్లాడుతూ అన్యాపదేశంగా ఒక విషయాన్ని ప్రస్తావించారు. ప్రధానంగా డిసెంబర్ 31న జస్టిస్ శ్రీ కృష్ణ కమిటీ నివేదిక వచ్చిన తరువాత రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉంటాయో అన్న విషయంలో ఒక ఆవేదన, ఒక ఆందోళన ఆయన మాట్లాడిన మాటల్లో వ్యక్తమైంది. అంతకన్నా ఎక్కువగానే ప్రజల్లో ఉంది. ఎంత దారుణంగా ఉందంటే డిసెంబర్ 31 తరువాత ఏదైనా ఒక కార్యక్రమం పెట్టుకోవాలన్నా, ఒక వ్యాపారం ప్రారంభించుకోవాలన్నా లేదా పెళ్లికి ముహూర్తం పెట్టుకోవాలన్నా ఈ రాష్ట్ర ప్రజలు ఆవేదనతోనూ, ఆందోళనతోనూ ఉన్నారన్నది వాస్తవం.

ఉ.11.40

పరిస్థితులు ఏవిధంగా ఉన్నా కూడా శాంతిభద్రతలు కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కేసుల ఎత్తివేత గురించి గౌరవ సభ్యులు మాట్లాడారు. అసలు శాంతిభద్రతల వైఫల్యం ఎలా జరిగిందో సమీక్షించుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఎందుకంటే డిసెంబర్ 31 డెడ్‌లైన్. ఆ డెడ్‌లైన్ దృష్ట్యా ప్రభుత్వం సమాయత్తం కావలసిన అవసరం ఉందని మా ప్రజారాజ్యం పార్టీ తరపున గుర్తు చేస్తున్నాం . ప్రధానంగా హైదరాబాదులో ఉన్న మొత్తం ప్రజలందరి ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. దానికి సంబంధించి ఇప్పటి నుంచే ఒక ప్రణాళికతో ముందుకెళ్లాలి. లేకపోతే కేసులు పెట్టడం, తర్వాత ఆ కేసులను ఎత్తేయాలని శాసనసభలో అన్ని పార్టీల వాళ్లు డిమాండ్ చేయడం, కేసులను ఎత్తేయడానికి ప్రభుత్వం సిద్ధం కావడం – ఇదంతా ఒక ఫార్స్‌లా ఉంటుందే తప్ప ప్రజలకు ఏమీ చేయలేకపోతున్నాం . కాబట్టి డిసెంబర్ 31 లోపల ప్రభుత్వం సమీక్షించుకోవాలి. కేసులు ఎత్తేయడం ముఖ్యం కాదు. భవిష్యత్తులో శాంతిభద్రతలు కాపాడడం కూడా చాలా ముఖ్యమనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. నిజంగా విద్యార్థులు నష్టపోకుండా ఎలాంటి చర్యలు తీసుకున్నా కూడా ఇక్కడ ఉన్న వాళ్లంతా హర్షిస్తారు. మళ్లీ కేసులు పెట్టే పరిస్థితులు తీసుకురావద్దని మాపార్టీ తరపున సూచిస్తున్నాం . ఎందుకంటే ఎక్కడెక్కడి నుంచో వచ్చి హైదరాబాదులో నివాసం ఉంటున్న లక్షలాది కుటుంబాల వాళ్లు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్న మాట వాస్తవం. రోజులు లెక్కబెడుతున్నారు. డిసెంబర్ 31 తర్వాత ఏమి జరుగుతుందో అనే ఆలోచనలో ఉన్నారు. కేసులనుంచి విద్యార్థులను విముక్తులను చేయడం ఎంత ముఖ్యమో భవిష్యత్తులో శాంతిభద్రతలు కాపాడడం కూడా అంతే ముఖ్యమనే విషయాన్ని మా ప్రజారాజ్యం పార్టీ నుంచి తెలియజేస్తున్నాం . దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రణాళిక ఏమిటి, ఏమి చేయబోతున్నారో వ్యక్తీకరించాలని కోరుతున్నాం .

శ్రీ జి. మల్లేష్ః సార్, ఇది చాలా సున్నితమైన విషయం . గౌరవ హోం మినిష్టర్‌గారు స్టేటుమెంటు ఇచ్చిన తర్వాత గౌరవ నూతన ముఖ్యమంత్రిగారు కూడా మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు పరిస్థితిని పూర్తిగా ఎనాలిసిస్ చేసుకుని, రానున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని, మంచి వాతావరణంలో ఈ రాష్ట్రాన్ని పరిపాలించవలసిన అవసరం ఉంది. మేము హౌస్ తరపున చెబుతున్నాం, అలాంటిది జరగాలంటే ఒక ప్రశాంతమైన వాతావరణం ఏర్పడాలి. ముందున్నది ముసళ్ల పండగ, ఈ ముసళ్ల పండగ నుంచి రాష్ట్రాన్ని ప్రభుత్వం కాపాడాలి. ప్రజలకు రక్షణ ఉండాలి, ప్రజల సమస్యలు పరిష్కారం కావాలి. దానికి నేను మనవి చేసేదేమంటే – ప్రధానంగా పెద్దపెద్ద క్రిమినల్స్, డెకాయిట్స్, దేశద్రోహుల మీద పెట్టిన కేసులను ఎత్తేసిన సందర్భాలు పార్లమెంటులో, అసెంబ్లీలో ఉన్నాయి. కాబట్టి నేను మనవి చేసేదేమంటే, విద్యార్థుల మీద పెట్టిన

కేసులను ఎత్తేసే విషయంలో భేషజాలకు పోవద్దు . వాళ్లందరినీ రెచ్చగొట్టిన దాంట్లో, తెలంగాణా ఇస్తామని ప్రకటించిన దాంట్లో ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత ఉంది. వారిదేమీ బాధ్యత లేదు. బాధ్యత గల ఒక జాతీయ పార్టీగా మేము చాలా స్పష్టంగా చెప్పాం . మీరు సరైన విధానం అవలంబించాలని చెబితే, మీకు విధానమే లేకుండా పోయింది. అన్నిటికంటే కూడా కాంగ్రెస్ పార్టీలో ఉండే కాంగ్రెస్‌వాదులే ఈ ప్రభుత్వానికి కుట్రదారులుగా ఉన్నారు. ఇది ఎటు దారితీస్తుందో తెలియదు. నేను ఆవేదనకు గురవుతున్నాను. అందుచేత విద్యార్థుల మీద పెట్టిన కేసులు, ప్రధానంగా తెలంగాణా ఉద్యమం సందర్భంలో, సమైక్యాంధ్ర ఉద్యమ సందర్భంలో – అక్కడి విద్యార్థులు, ఇక్కడి విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఎత్తేయాలి. మరొక విషయం హైదరాబాదు సమస్య . సందిట్లో సడేమియా అన్నట్లుగా మరొక సమస్య ముందుకొస్తోంది. హైదరాబాదులో మతకలహాల సమస్య ఉండడానికి వీలులేదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డిః అధ్యక్షా, ఈ శాసనసభలో బాధ్యత గల రాజకీయ పార్టీల వాళ్లందరూ మాట్లాడుతున్నపుడు, డిసెంబర్ 31 తర్వాత ఏదో ఉపద్రవం వస్తోంది, ఏదో జరగబోతోందనే సందేశం ఇవ్వడం న్యాయం కాదు. ఏమీ కాదు. ఉద్యమం జరిగితే జరగవచ్చు. అటువంటపుడు ఇక్కడ ఉన్న ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని చెప్పడం సరైనది కాదు. ఎవ్వరూ బిక్కుబిక్కుమనడం లేదు. డిసెంబర్ 31 తర్వాత అందరూ కూడా సంతోషంగా ఉంటారు. ప్రజలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలకు, ప్రభుత్వానికి ఉంది. ప్రజలెవ్వరూ కూడా భయపడవలసిన అవసరం లేదు. ప్రజలందరూ కూడా కలిసికట్టుగానే ఉంటున్నారు. ఇక్కడ ఉన్న సమస్య ఏమిటి అధ్యక్షా? ఈ రాష్ట్రాన్ని రెండు రాష్ట్రాలుగా విభజించాలన్నదే అంశం . ఇది ప్రజలకు సంబంధించిన అంశం కాదు, ఇది రాజకీయపరమైన అంశం, సామాన్య ప్రజలకు, ఇక్కడ ఉన్న ప్రజలకు సంబంధించిన అంశం కాదు. అధ్యక్షా, మీకు తెలుసు . ఒక్క రక్తపుబొట్టు కూడా చిందకుండా వాజ్‌పేయి గారు మూడు రాష్ట్రాలను విభజించడం జరిగింది. ఏదైనా పొరబాటు జరిగితే ప్రభుత్వం నుంచే జరగాలే తప్ప ఇక్కడ ఉండే ప్రజల నుంచీ ఎటువంటి గొడవ జరగదు. ప్రజలకు పూర్తి రక్షణ ఉంటుంది. రాజకీయ పార్టీలుగా ప్రజలకు పూర్తి రక్షణ కల్పిస్తాం. ఎవ్వరూ భయపడవలసిన అవసరం లేదు. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం రాజకీయపరమైన నిర్ణయం తీసుకోవాలి. ఆ విషయం ఆలోచించాలి. వాజ్‌పేయిగారు మూడు రాష్ట్రాలను ఏ రకంగా ఇచ్చారో ఆలోచించండి. మీరు ఒక రాష్ట్రాన్ని ఇస్తామని ఒకటిన్నర సంవత్సరం క్రితం ప్రకటించారు. ఒకటిన్నర సంవత్సరం పూర్తయినా ఆ దిశలో చర్యలు తీసుకోలేదు. డిసెంబర్ 31 తర్వాత ఏమి జరుగుతుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని చెప్పడం సరైన చర్య కాదు. ప్రజలకు మనం పూర్తి ధైర్యం కల్పించాలి. డిసెంబర్ 31 తర్వాత హైదరాబాదులో గానీ , ఎక్కడా గానీ ఏ సమస్య ఉత్పన్నం కాదని చెబుతున్నాం . డిసెంబర్ 31 లోపల శ్రీకృష్ణ కమిటీ నివేదిక ఇచ్చినా, ఇవ్వకపోయినా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేస్తామని, సమాంతరమైన అభివృద్ధి కోసం, వేగవంతమైన అభివృద్ధి కోసం ఈ రాష్ట్రాన్ని రెండు రాష్ట్రాలుగా విభజిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులను చక్కబెట్టడానికి, రాష్ట్రం ఒక అగ్నిగుండంగా తయారైంది కాబట్టి దాన్ని చల్లార్చడానికి, ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి శ్రీకృష్ణ కమిటీని వేయడం జరిగింది. రాష్ట్రంలో పరిస్థితులను చక్కబెట్టడానికి వేసిన కమిటీ రిపోర్టు వచ్చిన తర్వాత ఏదో జరగబోతోందని చెప్పి ఊహించడం ఏమిటో అర్థం కానటువంటి విషయం . ప్రధానంగా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను, మీరు కొంచెం మంచి హృదయంతో ముందుకు వచ్చి విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఉపసంహరించండి. వీళ్ల కంటె ఎక్కువ తప్పులు చేసిన వాళ్లు కూడా ఈరోజు బయట

తిరుగుతున్నారు. అసలు తప్పు చేసిన వాళ్లు తప్పించుకుని తిరుగుతున్నారు. విద్యార్థులు ఆవేశంలో, ఈ నాయకుల మాటలు విని, తాత్కాలిక ఆవేశంలో కొన్ని చర్యలు చేశారు కాబట్టి వాళ్లు అమాయకంగా అనేకమైన కేసుల్లో ఇరుక్కున్నారు కాబట్టి వాళ్ల మీద ఉన్న కేసులను బేషరతుగా ఎత్తేయాలని కోరుతున్నాను.

రెండోదేమంటే, ముఖ్యమంత్రిగారూ, మీ పలుకుబడిని ఉపయోగించి, ఈరాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా, అన్ని ప్రాంతాలకు నచ్చే విధంగా, మెచ్చే విధంగా, రాష్ట్రంలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా శ్రీకృష్ణ కమిటీ రిపోర్టు వచ్చేలా, కేంద్రం నిర్ణయం తీసుకునేలా మీరు కోరితే, ఆ రకమైన నిర్ణయాలు వస్తే రాష్ట్రంలో ఎలాంటి సమస్యలు లేకుండా, అన్ని ప్రాంతాల వాళ్లు హాయిగా, ఆరోగ్యంగా, స్వేచ్ఛగా జీవించడానికి అవకాశం ఉంటుంది. అలాంటి నిర్ణయం తీసుకోమని చెప్పండి. అలాగే విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఎత్తేయడానికి నిర్ణయం తీసుకోండి .

శ్రీమతి పి. సబితః అధ్యక్షా, ఈరోజు మాట్లాడుతున్న గౌరవ సభ్యులు – రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం ఉండాలని ఒక వైపు రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ధన, మాన, ప్రాణాలు కాపాడాలని ఒక వైపు విద్యార్థులపై ఉన్న కేసులను పరిశీలించమని ఒక వైపు ఈరాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరించండని శాసనసభలో వాళ్లంతా చెప్పకనే చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే దిశగా ఆలోచిస్తోంది. రేపు డిసెంబర్ 31 తర్వాత ఏదో జరుగుతుందని, డిసెంబర్ 31 తర్వాత ఉపద్రవం వచ్చేస్తుంది కాబట్టి విద్యార్థుల మీద కేసులు అలానే పెట్టాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. నిజంగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మాత్రమే కేసులను పరిశీలించాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని గౌరవ సభకు తెలియజేస్తున్నాను. మిగతా కేసులు కూడా case by case study చేయడం జరుగుతుంది. విద్యార్థులు గానీ, మిగతా ఉద్యమకారులు గానీ, ఎవరు అందులో ఇన్వాల్వ్ అయినా, ఇది ఉద్వేగభరితంగా చేసిన కార్యక్రమం, సంఘటన కాబట్టి తప్పకుండా పరిశీలిస్తామని మరొకసారి గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ ప్రస్తావించిన అంశంపై ఉదయమే చెప్పినట్లుగా, హైదరాబాదులో గానీ, రాష్ట్ర వ్యాప్తంగా గానీ కమ్యూనల్ కేసులు ఏవైతే ఉన్నాయో, వాటిల్లో నిజంగా అక్రమంగా అందులో ఇరికించినట్లు భావించివుంటే తప్పకుండా వాటిని కూడా పరిశీలిస్తాం .

ఉ.11.50

మైనారిటీ విద్యార్థుల మీద కావచ్చు, హిందూ విద్యార్థుల మీద కావచ్చు, ఏ విద్యార్థుల మీదనైనా కేసులుంటే వాటిని తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది. సభలో ఉన్న గౌరవసభ్యులందరికీ మనవి చేసేది ఒక్కటే అధ్యక్షా.........

SRI AKBARUDDIN OWAISI: Deputy Speaker Sir, Rowdy Sheets and History Sheets have been opened against innocent Muslim youth whose careers are in danger. Please ask the Government to close them.

(INTERRUPTIONS)

శ్రీమతి పి. సబిత : దాని గురించి సెపరేట్‌గా స్టేట్‌మెంట్ ఇస్తాము. సెపరేట్‌గా డిస్కస్ చేద్దాము. దీనితోబాటు గౌరవసభ్యులు ప్రస్తావించినట్టుగా విద్యార్థుల ఉద్యమం చేస్తున్నప్పుడు, ఎస్‌సి యాక్ట్ మీద పెట్టిన

కేసులు, చాలా సందర్భాలలో  ఒకే సమయంలో కేసులు పెట్టారని కొన్ని విషయాలు ప్రస్తావించారు.  అవన్నీ ఎగ్జామిన్ చేస్తాము.  ఏదైనా సమస్య ఉత్పన్నం అయినప్పుడు  ఆ సంఘటన జరిగిన ప్రాంతంలో  ప్రశాంతమైన వాతావరణం తీసుకురావడానికి మాత్రమే ప్రయత్నం చేస్తాము.  ఉద్యమాలు జరుగుతున్నప్పుడు వారి అభిప్రాయాలు వెలిబుచ్చే ప్రయత్నంలో భాగంగా చేస్తున్నప్పుడు, ప్రజలకు విఘాతం కలిగించకుండా ఉండడానికి మాత్రమే  పోలీసు శాఖ ప్రయత్నం  చేస్తుంది.

SRI AKBARUDDIN OWAISI:

جناب اکبرالدین اویسی: ڈپٹی اسپیکر صاحب! وزیر داخلہ کو مسلم نوجوانوں کے خلاف History Sheets اور Rowdy Sheets بند کرنے کے لئے بولئے۔ اس سلسلہ میں مستقل Statement کب آئے گا، اس کا کچھ پتہ نہیں، اس لئے کہ موجودہ سیشن ٹھیک طرح سے نہیں چل رہا ہے۔

శ్రీమతి పి. సబితః అధ్యక్షా!  ప్రభుత్వం తప్పకుండా కేసులను స్టడీ చేస్తుంది. రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం ఉండడానికి ప్రభుత్వం వ్యవహరిస్తున్న దానికి , శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించడానికి,  రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరినీ కాపాడవలసిన  బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది.  కాబట్టి ఆ దిశగా  తీసుకున్న నిర్ణయాలలో  అందర్నీ సహకరించమని కోరుతున్నాను.  దయచేసి ఈ విషయంలో విద్యార్థి లోకానికి  అప్పీల్ చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI:

جناب اکبرالدین اویسی: صاحب! مسلم نوجوانوں کے خلاف History Sheets اور Rowdy Sheets کھول دئے گئے ہیں، جس کی وجہ سے ان کا مستقبل خراب ہو رہا ہے۔ صاحب! وزیر داخلہ کو ان نوجوانوں کے خلاف درج کئے گئے کیسوں کو withdraw کرنے کے لئے بولئے۔ صاحب! اگر وہ کیسوں کو withdraw نہ کیا جائے تو یقیناً ہماری بے عزتی ہوگی۔

శ్రీమతి పి. సబిత ః  దయచేసి భవిష్యత్తును దృష్టిలో  పెట్టుకోండి.  ఉద్యోగావకాశాలను  దృష్టిలో పెట్టుకొని, మీరు చేస్తున్న ఉద్యమాలలో లిమిట్స్ క్రాస్ కాకుండా ఉండేట్లు మీరు వెల్లడించే అభిప్రాయాలు ప్రజాస్వామ్యయుతంగా వెల్లడించేట్లుగా వ్యవహరించమని మరొక్కసారి అప్పీల్ చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, It is not known when a separate Statement is going to come, as this Session is not being run properly.  So let the Hon'ble Home Minister mention the same in this Statement itself.  If their cases are not withdrawn, it is a matter of disgrace for us.

MR.DEPUTY SPEAKER: The Chief Minister has agreed to give a separate Statement. During that time, you can raise the issue again.

(MEMBERS BELONGING TO MIM PARTY RUSHED TO THE PODIUM)

MR.DEPUTY SPEAKER: The House is adjourned for ten minutes.

(Then the House adjourned at 11.52 a.m.)

మ.12.30

**(The House reassembled At 12.30 pm )**
**( The Hon’ble Dy.Speaker in the Chair)**

* * *

## సభా కార్యక్రమం

(ఈ సందర్భంలో పోడియం వద్ద ఉన్న టిఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ "విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తి వేయాలి" అని నినాదాలు చేయసాగారు)

MR.DEPUTY SPEAKER: I said I would give you an opportunity. మీరు దాన్ని ఉపయోగించుకోండి. రెండు సార్లు మీకు క్లారిఫికేషన్స్ కొరకు అవకాశం ఇచ్చాను. If you still want to protest, I will give you an opportunity.

## ప్రభుత్వ బిల్లు

**2010, ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయాల చట్టాలు (సవరణ) బిల్లు**

**(ప్రవేశపెట్టబడినది)**

I request the Minister for Finance, on behalf of the Minister for Education, to move the motion for leave to introduce the Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2010.

SRI ANAM RAMNARAYANA REDDY: (Deputizing the Hon'ble Minister for Higher Education and Technical Education) (Minister for Finance): Sir, I beg to move:

"that leave be granted to introduce the Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2010"

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"that leave be granted to introduce the Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2010"

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

MR.DEPUTY SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up tomorrow in the evening session and the amendments to the said Bill will be received up to 4 p.m. today.

1. The Andhra Pradesh Universities (Amendment) Bill, 2010 (L.A. Bill No.21 of 2010)
2. The Andhra Pradesh Micro Finance Institutions (Regulation of Money Lending) Bill, 2010 (L.A. Bill No. 22 of 2010)
3. The Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2010 (L.A. Bill Bo. 23 of 2010)
4. The Andhra Pradesh Self Help Groups Women (Leasing of Agricultural Land) Bill, 2010 (L.A. Bill No. 24 of 2010)
5. The Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2010 (L.A. Bill No.25 of 2010)

## సభా కార్యక్రమం

## హోం మంత్రి ప్రకటనపై అభ్యంతరాలు

MR.DEPUTY SPEAKER: I have given you substantial opportunity to discuss on this very important subject. విద్యార్థుల పైన పెట్టిన కేసులు ఎత్తివేయడం గురించి సుదీర్ఘ సమయం మనం చర్చించుకున్నాం. ఇంకోసారి మీకు అవకాశం ఇవ్వడానికి కూడా నేను సిద్ధంగా ఉన్నాను. I am willing to give you another opportunity.

(పోడియం వద్దనున్న టిఆర్ఎస్ సభ్యుల నినాదాలు కొనసాగింపు)

I request the Members to please go back to their seats.

(ఈ సందర్భంలో టిడిపి సభ్యులు "విద్యార్ధులపై కేసులు ఎత్తివేయాలి – రైతుల సమస్యలపై చర్చ ప్రారం భించాలి" అని రాసివున్న ప్లకార్డులు ప్రదర్శిస్తూ, '' రైతాంగ సమస్యల పైన చర్చ జరపాలి'' అని నినాదాలు చేయసాగారు)

Do not bring exhibits in the House. Please don't do that. All of you please go back to your seats. రైతుల సమస్యల పైన చర్చించాల్సిన బాధ్యత మనందరి పైనా ఉంది. దయచేసి సహకరించండి.

(ఈ సందర్భంలో పోడియం వద్ద ఉన్న టిఆర్ఎస్ సభ్యులు, వెల్‌లో ఉన్న టిడిపి సభ్యులు తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ కె.జానారెడ్డి (పంచాయతీరాజ్ శాఖామంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులందరికీ నేను తిరిగి మంత్రిగా వచ్చిన సందర్భంలో ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరూ ఒక విషయం గమనించాల్సిన అవసరం ఉంది.

(ఈ సందర్భంలో టిఆర్ఎస్ సభ్యులు శ్రీ టి.హరీష్‌రావు వెల్‌లోకి వచ్చారు)

శ్రీ టి.హరీష్ రావు(మైకు లేకుండా) : కేసులు ఎత్తివేస్తారా, లేదా స్పష్టంగా చెప్పాలి.

శ్రీ కె.జానారెడ్డి : అధ్యక్షా, కేసులు ఎత్తివేసే విషయమే మాట్లాడుతున్నాను. విద్యార్ధుల ఆవేదన, ఆందోళనను దృష్టిలో ఉంచుకుని టిఆర్ఎస్, తెలుగుదేశం మరియు ఇతర పార్టీల విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని హామీ ఇచ్చిన మేరకు తప్పకుండా......

శ్రీ టి.హరీష్ రావు(మైకు లేకుండా) : మీరు హోంమంత్రిగా ఉన్నప్పుడు కొన్ని కేసులు ఎత్తివేశారు.

MR.DEPUTY SPEAKER: Please go back to your seat.

శ్రీ కె.జానారెడ్డి : కేసులు అనేక సార్లు ఎత్తివేసిన మాట నిజం. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు తప్పకుండా......

శ్రీ టి.హరీష్ రావు(మైకు లేకుండా) : హత్యలు చేసిన వాళ్ల మీద కేసులు ఎత్తి వేశారు.

శ్రీ కె.జానారెడ్డి : గతంలో కేసులు ఎత్తి వేసిన ఉదంతాలున్నాయని గమనించాం, అర్ధం చేసుకున్నాం. మీరందరూ అడిగారు కాబట్టి తప్పకుండా ఈ కేసుల విషయంలో కూడా పరిశీలన చేయవలసిన అవసరం ఉందనే ఇప్పుడు కొన్ని కేసులు ఎత్తి వేసిన విషయాన్ని గమనించండి. మిగతా కేసుల విషయం కూడా తప్పకుండా పరిశీలించి ఎత్తివేసే దిశలోనే ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మీరు నమ్మకం ఉంచండి, విశ్వాసం ఉంచండి. నేను చెప్పే విషయాన్ని గమనించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. తప్పకుండా ఈ ప్రభుత్వం మీద విశ్వాసం ఉంచండి. కేసులు ఎత్తివేయాలనే సదుద్దేశంతో, ఆ దిశలో పయనించి ఈరోజు కేసులు ఎత్తివేసిన సంఖ్యను తెలిపాము. మిగిలిన కేసులను కూడా దశల వారీగా పరిశీలించి ఎత్తివేయడానికి ప్రభుత్వ పరిశీలనలో

ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి గారు తెలియచేశారు. కాబట్టి కేసులు ఎత్తేసే దశలోనే ఉంటుందని మీ అందరికీ మనవి చేస్తున్నాను.

(ఈ సందర్భంలో టి.ఆర్.ఎస్. సభ్యులు తిరిగి "అక్రమ కేసులు వెంటనే ఎత్తేయాలి" అని నినాదాలు చేస్తూ
పోడియం వద్దకు చేరుకున్నారు)

MR.DEPUTY SPEAKER: I have given you substantial time. You should all cooperate. రైతుల సమస్యల పైన మనం మాట్లాడుకోకపోతే శాసన సభలో మనం రైతులకు తగిన న్యాయం చేయలేము. Please cooperate. I am requesting the Members once again to please cooperate.

(టిఆర్ఎస్ సభ్యులు "ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి" అని నినాదాలు చేయసాగారు)

మీరు మాట్లాడాలనుకుంటే మీకు మరొకసారి అవకాశం ఇస్తాను. Rajendar garu, I will give you another opportunity if you want to talk. This is not proper. I will give you another opportunity to talk.

(నినాదాల కొనసాగింపు)

The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 12.38 p.m. for 15 minutes)

మ.1.10

(విరామానంతరం సభ మ.01.13 నిమిషాలకు పునఃప్రారంభమైంది. )

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమం
## హోం మంత్రి ప్రకటనపై అభ్యంతరాలు మరియు రైతుల సమస్యలపై చర్చ కొరకు అభ్యర్థనలు

(సభ ప్రారంభమైన వెంటనే అప్పటికే పోడియం వద్ద నిలబడి ఉన్న తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీకి చెందిన గౌ. సభ్యులు "విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి" అని వ్రాసి వున్న పేపర్ ప్లకార్డులను ప్రదర్శిస్తూ, గట్టిగా నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు కూడా తమ, తమ స్థానాల వద్ద నిలబడి "రైతుల సమస్యలపై చర్చను ప్రారంభించాలి" అని వ్రాసి వున్న పేపర్ ప్లకార్డులను ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఇప్పుడూ... హోం మినిస్టర్ గారి స్టేట్‌మెంట్ తరువాత, మీకు అవకాశం ఇస్తానని చెప్పాను.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి(కొడంగల్): సార్, రైతుల సమస్యలపై చర్చించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: అవునండీ. రైతుల సమస్యలపై చర్చించడానికి నేను సిద్ధంగా ఉన్నాను కదా. రైతు సమస్యల గురించి మనం మాట్లాడుకోవాలి.

శ్రీ టి. హరీష్‌రావు : సార్, సీఎం గారు కూడా వున్నారు. మొత్తం కేసులు ఎత్తివేస్తామని చెప్పమనండి.

శ్రీ జయమంగళ వెంకటరమణ(కైకలూరు): రైతుల సమస్యలపై చర్చ ప్రారంభించాలి.

(ఈ సందర్భంలో రైతుల సమస్యలపై చర్చించాలని ప్రజారాజ్యం పార్టీ గౌరవ సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి గౌరవ ఉపసభాపతి గారిని అభ్యర్థించసాగారు)

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు డా.నాగం జనార్ధనరెడ్డి గారు తమ స్థానం వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. DEPUTY SPEAKER: Nagam Janardhan Reddy garu, You are a senior member. మీరు కూడా ఆ విధంగా చేస్తే ఎట్లా? Please cooperate. దేనికైనా ఒక ప్రొసీజరు ఉంటుంది. We all have a procedure. We cannot do that. Substantial time has been given to you. హోం మినిస్టర్ గారు రెండు సార్లు మీరు లేవనెత్తిన అంశంపై క్లారిఫికేషన్ ఇచ్చారు. ముఖ్యమంత్రి గారు కూడా ఇంటర్వీన్ అయ్యారు. దాని తరువాత జానారెడ్డి గారు కూడా ఇంటర్వీన్ అయ్యారు.

శ్రీ టి. హరీష్‌రావు : సార్, క్లారిఫికేషన్ రాలేదు. ప్రభుత్వం నుండి సరైన సమాధానం రాలేదు. ఒక్కసారి మాట్లాడేందుకు అవకాశమివ్వండి.

MR. DEPUTY SPEAKER: We all have a procedure.

(ఈ దశలో ప్రజారాజ్యం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ, తమ స్థానాల వద్ద నిలబడి " రైతులలో ఆత్మస్థైర్యం కల్పించండి. తడిసిన పంటలను కనీస మద్దతు ధరపై కొనుగోలు చేయాలి" అని వ్రాసి వున్న పేపర్ ప్లకార్డులను ప్రదర్శిస్తూ తమ, తమ స్థానాల వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

Please restrain from bringing exhibits in the House.

(INTERRUPTIONS CONTINUED)

సభ జరగాలని గౌరవ సభ్యులందరూ కోరుకుంటే సహకరించాల్సిన అవసరం ఖచ్చితంగా వుంది.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ డి. నరేంద్రకుమార్ తమ స్థానం వద్ద నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

(విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

దయచేసి, గౌరవ సభ్యులను నేను కోరుతున్నాను. Please go back to your seats. Let the House come into order. బిఏసీలో మనం ఏవిధంగా నిర్ణయించుకున్నామో, కనీసం ఆ విధంగా నడుచుకుందాము.

శ్రీ టి. హరీష్ రావు : సార్, మాకు మైకిస్తే మేము వెనక్కు వెళ్లిపోతాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : అదెట్లా సాధ్యమౌతుందండీ. I have been more than accommodative in trying to come to your rescue. అయినా గాని మీరు సహకరించకపోతే ఎట్లా? It is very unfortunate.

శ్రీ ఈటెల రాజేందర్: సార్ మాకు మైకివ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఇప్పుడు మనం ఒక సబ్జెక్టు పూర్తి చేసుకుంటే, ముఖ్యమైన రైతుల సమస్య మీద మనం చర్చించగలుగుతాము.

శ్రీ జయమంగళ వెంకటరమణ : సార్, ధాన్యం కొనుగోలు చేయకపోతే 20 లక్షల కుటుంబాలు రోడ్డు మీద పడతాయి.

(ఈ దశలో ప్రజారాజ్యం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు "రైతు సమస్యలపై చర్చ ప్రారంభించాలి" అని గట్టిగా నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. DEPUTY SPEAKER: Let the Government make an appeal. Yes, Minister for Finance.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, శాసన సభ ప్రారంభానికి ముందే బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో రెండు ప్రధానమైన అంశాలను చర్చించాలని అన్ని పక్షాలు కూడా అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం, మీరు, ప్రభుత్వం వైపు నుండి ముఖ్యమంత్రి గారు కూడా దానికి ఆమోదం తెలపడం జరిగింది. విద్యార్థుల సమస్యపట్ల గానీ, ఈ రాష్ట్రంలో అకాల వర్షాలు, అధిక వర్షాల వల్ల, తుఫాన్ల వల్ల రైతులకు జరిగిన నష్టాన్ని గురించి చర్చించాలని భావించడం జరిగింది. రెండు రోజుల సమయం వృథా అయిన తరువాత, ఈ రోజు ఉదయం విద్యార్థులకు సంబంధించిన అంశంపై సభలో హోం మినిస్టర్‌గారు సమాధానం చెప్పడం, ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పడం, జానారెడ్డిగారి లాంటి సీనియర్ మంత్రివర్యులు దీని మీద మాట్లాడటం జరిగింది

అధ్యక్షా. అన్ని విధాలుగా పూర్తిగా చర్చ జరిగిన తరువాత సమాధానమిచ్చాక కూడా ఇవాళ రాష్ట్రంలో ప్రధానమైనటువంటి దాదాపు 25, 30 లక్షల ఎకరాల నష్టం జరిగినటువంటి రైతాంగం యొక్క సమస్యలను చర్చించకుండా ఇవాళ అడ్డుకునే ప్రయత్నం జరగడం సరైంది కాదు. ఇవాళ చాలా దురదృష్టకరమైన పరిస్థితి.

ఈ రాష్ట్రంలో అనేక జిల్లాల్లో రైతాంగం ఎదురుచూస్తూ వుంది. ఈ ప్రభుత్వం ఏ రకమైన ప్రయత్నం చేస్తుంది, ఏ రకమైనటువంటి ఆలోచన చేస్తుంది, ప్రభుత్వం మాకు ఏ విధమైన రాయితీలు ఇస్తుంది, మమ్మల్ని ఏ విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం కాపాడుతుందని, ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ శాసన సభ సమావేశం మాకు ఏ విధమైన ఊరటనిస్తుందని లక్షలాది మంది రైతు కుటుంబాలు ఎదురు చూస్తుంటే, ఇవాళ రైతుల పక్షంగా ఆ సమస్యనే చర్చించడానికి లేదని, ఆ సమస్యనే సభలో చర్చకు రానివ్వమనే ధోరణిలో ఇవాళ సోదర సభ్యులు ఉండటం చాలా బాధాకరం, దురదృష్టకరమని నేను తమ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను, రైతుల యొక్క సమస్యని వెంటనే చర్చకు తీసుకురావడానికి అందరూ సహకరించండి. అన్ని విధాలా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి ఈ సభ ఒక ఆలోచన చేసే విధంగా మీరు సహకరించాలని కోరుతున్నాను.

(గౌరవ ఆర్థిక శాఖామాత్యుల ప్రసంగం ఆద్యంతం తెలుగుదేశం, తెలంగాణా రాష్ట్ర సమితి, ప్రజారాజ్యం పార్టీల గౌరవ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింది.)

మ.1.20

(టి.ఆర్.ఎస్ సభ్యులు పోడియం దగ్గర నిలబడి జై తెలంగాణ, జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేయసాగారు)

MR.DY.SPEAKER:We have discussed it in detail. We have spent more than 2 ½ hours.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు విద్యార్థులపైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని రాసిన ప్లకార్డులను ఉప సభాపతి వైపు చూపించసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: సభ నడుపుకుందామండీ. అవకాశాన్ని మీరు ఉపయోగించుకోండి. రాష్ట్ర ప్రజలు మరియు రైతాంగం చర్చ గురించి ఎదురు చూస్తున్నారు. Why did'nt you cooperate. Please co-operate. We have spent more than 2 ½ hours. Please cooperate. దయచేసి కూర్చోండి. సభ సజావుగా జరిగితేనే మనం సమస్యలపైన చర్చించుకోగలుగుతాం కనుక దయచేసి సహకరించండి.

(టి.డి.పి సభ్యులు రైతుల సమస్యలపై చర్చ ప్రారంభించాలనే ప్లకార్డులు చూపిస్తూ నినాదాలు చేయసాగారు)

MR.DY.SPEAKER: He has made an appeal on behalf of the government.

DR.NAGAM JANARDHAN REDDY(WITHOUT MIKE): Sir, we are not accused.

MR.DY.SPEAKER: Janardhan Reddy Garu, you are a senior member. మీరే అలా అంటే ఎట్లా ? That is not correct. There are some proceedures which we have to follow in the House. The Chair is requesting all the Hon'ble Members to cooperate. In the interest of the State we should all come together.

(పి.ఆర్.పి సభ్యులు రైతుల సమస్యలపై చర్చ జరపాలని ప్లకార్డులు ఉప సభాపతివైపు చూపిస్తూ నినాదాలు చేయసాగారు)

(టి.ఆర్.ఎస్ సభ్యులు విద్యార్థులపైన పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్లకార్డులు చూపిస్తూ పోడియం దగ్గర నినాదాలు చేయడం కొనసాగించారు )

MR.DY.SPEAKER: Please co-operate.

SRI T.HARISH RAO(WITHOUT MIKE) Sir, mood of the House చూడండి.

MR.DY.SPEAKER: we have gone with the mood of the House. It is un-prec edented. We have put the question hour aside. That is not proper.

(INTERRUPTIONS)

Please cooperate. It is very unfortunate.

MR.DY.SPEAKER: The House is adjourned to meet again tomorrow at 9.00 A.M.,

(Then the House was adjourned at 1.25 P.M to meet again on 14.12.2010 at 9.00 A.M)